ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 30, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## జమలాపురంలో 3 నుంచి 12 వరకు శ్రీదేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు

7వ పేజీలో...




# పంచాయతీ ఎన్నికలకు.. సమాయత్తం

## జిల్లాలో 6,23,947 మంది ఓటర్లు

- ఫైనల్ ఓటర్ల జాబితాను విడుదల చేసిన అధికారులు
- ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు బిజీబిజీ
- గెలుపు గుర్రాల కోసం రాజకీయ పార్టీల కసరత్తు
- ఈసారి కూడా తమకే అవకాశం ఇవ్వాలంటూ మాజీల వేడుకోలు
- పార్టీలు, నాయకుల చుట్టూ తిరుగుతున్న ఆశావహులు...

కొత్తగూడెం- ప్రభాతవార్త : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక పోరు రానే వచ్చేసింది. పంచాయతీ ఎన్నికల సమరశంఖం పూరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం అధికార యంత్రాంగం పూర్తి కసరత్తు చేస్తోంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొత్తం 6,23,947 మంది ఓటర్లు ఉన్నట్లు ఫైనల్ పబ్లికేషన్‌ను తాజాగా శనివారం విడుదల చేసింది. దీంతో అధికారులు పరుగులు తీస్తున్నారు. పంచాయతీల్లో ఓటర్ల సంఖ్యను బట్టి, వార్డుల సంఖ్యను బట్టి పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల స్థితి ఎలా ఉంది, ఒకవేళ పోలింగ్ కేంద్రాల ప్రమాద భరితంగా ఉంటే ప్రైవేట్ భవనాల్లో ఏర్పాటు చేయాలా అనే విషయాలను పరిశీలిస్తున్నారు.

పంచాయతీల వారీగా ఫైనల్ ఓటర్ల జాబితా రిలీజ్ కావడంతో కిందిస్థాయి సిబ్బంది నుంచి పైస్థాయి అధికారుల వరకు అందరూ పోలింగ్ నిర్వహణ కోసం తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక పోలింగ్ ప్రక్రియకు అతి ముఖ్యమైన నామినేషన్ల ఘట్టం, విత్‌డ్రాలు, స్క్రూట్నీ, పోలింగ్ ప్రక్రియ ఇలా తేదీలను ఖరారు చేయడమే తరువాయి ఎక్కడా ఏ చిన్న పొరపాటు దొర్లకుండా ఉండేందుకు అధికారులు ఇప్పటి నుంచే పూర్తి కసరత్తు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ ఎన్నికల నిర్వహణపై సన్నద్ధం చేస్తున్నారు.

2వ పేజీలో...




2 లో..

## రెవెన్యూ మంత్రి పొంగులేటి ఇలాఖాలో..

# అవినీతి లీలలు

- 'అమ్యామ్యాలు' ఇస్తే చాలు భూమి లేకపోయిన మీ పేరిట భూమి వస్తది
- ఇక్కడ కౌలుదారుడే...పట్టాదారుడు కావచ్చు
- రెవెన్యూ కార్యాలయం రికార్డులు దగ్ధం- చేతివాటంకు ఊతం
- ఓవిఆర్‌వో చేసిన నిర్వాకం-భూమిని కోల్పోయిన రైతు
- న్యాయం కోసం నిరుపేద రైతు షేక్.మూసా పోరాటం

నేలకొండపల్లి, ప్రభాతవార్త

'రాజు తల్చుకుంటే దెబ్బలకు కొదువా' అన్నట్లు భూమి ఉన్న రైతును భూమి లేని నిరుపేదగా చూపవచ్చు,

8వ పేజీలో...

## అధికారం ముసుగులో దౌర్జన్యం

- పేద రైతుపై అధికార పార్టీ నేత ఆగడాలు...
- అధికార పార్టీ నేత దగ్గరుండి నా భూమి దున్నించారు...
- ప్రతి ఏటా ఈ భూమికి కౌలు చెల్లిస్తున్నా....
- 6ఎకరాలు దేవుడు భూమిపై కన్ను....
- కౌలు డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించాను...
- నా భూమిని, నన్ను కాపాడాలంటూ రైతు బిక్షం ఆవేదన



2వ పేజీలో...

# ఆ చెట్లు నపుంసకమని మీకెప్పుడు తెలిసింది ?

- మావాళ్ళిచ్చిన కొత్త వాటిని ఎందుకు నాటుకోలేదు
- సోమిరెడ్డి కేసులో హార్టికల్చర్ సూటి ప్రశ్నలు
- బాధితుడి ధీటైన జవాబులు
- హాప్‌టైప్ పామాయిల్ ప్లాంట్లకు పరిహారమెప్పుడు

సత్తుపల్లి-ప్రభాతవార్త

సత్తుపల్లి మండల రైతు సోమిరెడ్డి కి-రాష్ట్ర ఉద్యానవనశాఖ కమీషనర్‌కి మధ్యన ఆసక్తికర సంవాదం జరిగింది. హాప్‌టైప్ ప్లాంట్లవల్ల తాను రూ.60లక్షలకు నష్టపోయానని, అందువల్ల ఆ పరిహారమిప్పించమంటూ బాధిత రైతు హైకోర్టుని ఆశ్రయించడం, తగిన న్యాయం చేయాలని నాయమూర్తి ఆదేశించడం..ఇదంతా జరిగిన కథ. అందరికీ తెలిసిందేకూడా. ఈక్రమంలో మొన్న 27వతేదీన పిటిషనర్‌ని హైద్రాబాద్ పెద్దలు



# పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం...

(మొదటి పేజీ తరువాయి..)

**– అందుబాటు డ్రాఫ్ట్ నోటిఫికేషన్...**

నూతన పంచాయతీరాజ్ చట్టం ద్వారా జిల్లాలో అధనంగా కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే గత పంచాయతీ ఎన్నికలు నిర్వహించారు. తర్వాత భద్రాచలం, సారపాక పంచాయతీలను అధనంగా ఐదు పంచాయతీలుగా చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్నికల నిర్వహణకు ఇప్పటి వరకు అనుమతి రాలేదు. అయినా వాటితో కలిపి పంచాయతీ అధికారులు వార్డుల విభజన చేశారు. జిల్లా వ్యాప్తుంగా మొత్తం 484 పంచాయతీలు ఉండగా 4314 వార్డులుగా విభజించారు. అయితే ఈసారి జరిగే ఎన్నికల్లో కూడా భద్రాచలం, సారపాకలో పెరిగిన పంచాయతీలకు నిర్వహించడం లేదని తెలుస్తోంది. తాజాగా విడుదల చేసిన ఓటర్ల జాబితాలో మొత్తం 479 పంచాయతీలకు మాత్రమే ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేశారు. మొత్తం 6,82,858 మంది ఓటర్లు ఉన్నట్లు గత అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో రూపొందించిన జాబితా ప్రకారం ఉంటే. తాజాగా శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో 479 పంచాయతీలకు గాను 6,23,947 మంది ఓటర్లు ఉన్నట్లు నిర్ధారించారు. దీనినిబట్టి భద్రాచలం, సారపాకలోని ఐదు పంచాయతీలకు ఎన్నికలు జరగనట్లే అని నిర్ధారణ అవుతోంది.

**– జిల్లాలో 6,23,947 మంది ఓటర్లు**

గత అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో రూపొందించిన జాబితా ఆధారంగా పంచాయతీలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారు చేసిన అధికారులు జిల్లాలో 22 మండలాలకు 484 పంచాయతీల్లో 4314 వార్డుల్లో 6,82,858 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అయితే భద్రాచలం, సారపాకలోని ఐదు పంచాయతీలను మినహాయించిన తర్వాత తాజాగా మొత్తం 21 మండలాల్లో 479 పంచాయతీలకు సంబంధించి 4232 వార్డులకు మాత్రమే ఫైనల్ ఓటర్ల జాబితాను విడుదల చేశారు. దీని ప్రకారం ఫైనల్ పబ్లికేషన్ ఆధారంగా జిల్లా వ్యాప్తుంగా 3,02,464 మంది పురుష ఓటర్లు, 3,19,660 మంది మహిళా ఓటర్లు, 23 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నాయి. వీటన్నింటిని కలిపి జిల్లా వ్యాప్తుంగా 21 మండలాల్లో 6,23,947 మంది ఓటర్లు పంచాయతీ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు.,

**– పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం...**

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఫైనల్ ఓటర్ల జాబితా పబ్లికేషన్‌ను అధికారులు విడుదల చేయడంతో అధికారులు ఎన్నికల నిర్వహణ కోసం సమాయత్తమవుతున్నారు. పంచాయతీల వారీగా స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరూ కలిసి తమ పంచాయతీల్లో ఎన్నికలు సజావుగా జరిగేలా చూసుకుంటున్నారు. తమతమ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఎన్ని పోలింగ్ కేంద్రాలు, మౌలిక వసతులు, దివ్యాంగ ఓటర్లు, నడవలేని వయోవృద్ధ ఓటర్లు, అనారోగ్యంతో మంచాన పడి చికిత్స పొందుతున్న వారి వివరాలను సేకరిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు ఈవీఎం పద్ధతిలో జరగవు. బ్యాలెట్ పద్ధతిలోనే జరుగుతాయి. ఇక ఎన్నికల సంఘం తేదీలను ఖరారు చేయడమే ఆలస్యం అధికారులు మరింత ముమ్మరంగా ఏర్పాట్లు చేసేందుకు అంతా సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది.

**– గెలుపు గుర్రాల కోసం రాజకీయ పార్టీల కసరత్తు**

ఈసారి జరిగే పంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా సరే గెలిచి సర్పంచ్ పదవిని దక్కించుకోవాలని, వార్డు స్థానాలను కూడా తమ కైవసం చేసుకోవాలనే ఆలోచనతో ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాల కోసం కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. ఎన్నికల సంఘం తేదీలు ఖరారు చేయకముందే అబ్యర్థులను ఎంపిక చేసుకుంటే తర్వాత ఎలాంటి ఇబ్బందులు ఉండవని, అసలు ఒక్కో పంచాయతీ నుంచి అన్ని పార్టీలకు రెండు, మూడు అభ్యర్థనలు వస్తున్నట్లు కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. అయితే వీటితే ఎవరికి బలం, బలగం ఎక్కువగా ఉంది, వారికి ప్రజల్లో పలుకుబడి ఉందా లేదా, లేదా పంచాయతీలో రిజర్వేషన్ల పరంగా ఎవరిని నిలబడితే ఖచ్చితంగా గెలిచి తీరుతారు అన్న కోణాల్లో ఆయా పార్టీలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో వీరు పోటీ చేసిన వారేనా, లేదా అంతకుముందు ఎన్నికల్లో వీరు ఓడిపోవడానికి కారణాలు ఏమిటి, లేదా ఇప్పుడే బరిలో నిలబడుతున్నారా అని కూడా ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఎవరో ఒకరిని నిలబెట్టక తప్పదు. అయితే ఆ నిలబెట్టే క్యాండిడేట్ స్ట్రాంగ్ పర్సన్ అయితే తమ పార్టీకి పట్టు ఉంటుందని ఆ విధంగా మంచి అభ్యర్థుల ఎంపిక కోసం, గెలుపు గుర్రాల వేటలో పార్టీలు పడ్డట్లు విశ్వసనీయ సమాచారం.

**– పార్టీలు, నాయకుల చుట్టూ తిరుగుతున్న ఆశావహులు...**

పంచాయతీల్లో ఓట్ల సంబురాలు ప్రారంభం కానున్నట్లు తెలిసిన వెంటనే, సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత నుంచి ఆశావహులు, మాజీ సర్పంచ్‌లు పార్టీలు, నాయకుల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే గతంలో అధికార పార్టీలో ఉండి గెలిచిన వారు ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని ఆలోచించుకొని ఇప్పుడు ఎవరైతే అధికారంలో ఉన్నారో ఆ పార్టీలో చేరి ఈసారి కూడా పంచాయతీ పగ్గాలు తామే చేజిక్కించుకోవాలని పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులను బతిమాలుకుంటున్నట్లు తెలుస్తోంది. కేవలం ఎన్నికల సమయంలో పార్టీలో చేరి గెలిచిన తర్వాత ప్లేట్ ఫిరాయించే వారిని నమ్మవద్దంటూ సీనియర్ నేతలు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఈ సారి కూడా వారికే అవకాశం ఇస్తే ఇక మా పరిస్థితి ఏంటని ఆశావహులు పార్టీల నేతలను ప్రశ్నిస్తున్నారు. పార్టీ పటిష్టత కోసం అలుపెరగక పనిచేస్తుంటే తమను కాదని ఇప్పుడిప్పుడు పార్టీలో చేరుతున్న వారికి అవకాశం ఇవ్వడం సరికాదని, తమకు కూడా మంచి అవకాశాలు కల్పించాలంటూ వారు అభ్యర్థిస్తున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఏ పార్టీ నుంచి ఎవరెవరు పోటీ చేస్తారనే విషయాలు నామినేషన్ దాఖలు చేసే రోజున బట్టబయలు కానున్నాయి. అప్పటి వరకు వేచి చూడక తప్పదు.

# ఆ చెట్లు నపుంసకమని మీకెప్పుడు తెలిసింది ?

(మొదటి పేజీ తరువాయి..)

చర్చలకు ఆహ్వానించారు. ఈరోజున ఉదయం 11 గంటలకు పర్సనల్ హియరింగ్‌కి హాజరుకావాలని, లేని ఎడల ఈ సదవకాశాన్ని (ఆపర్చ్యునిటి) ని కల్పోతారని కూడా అందులో నొక్కివక్కాణించారు కూడాను. కమీషనర్–టిఎస్‌ఆయిల్‌ఫెడ్ ఎండి యస్మీన్‌బాషా నుంచి ఫెడరేషన్ జిఎం సంతకంతో కూడిన ఈ ఆహ్వాన పత్రికని పుచ్చకాయల సోమిరెడ్డి, పుచ్చకాయల చెల్లమ్మ, పుచ్చకాయల రమేష్‌రెడ్డి ల చిరునామాలతో పంపారు. దరిమిలా తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్‌ఆయిల్‌పాం గ్రోయర్స్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వరరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యల సారథ్యంలో సోమిరెడ్డి కుమారుడు ఈ చర్చలకు హాజరయ్యారు. ఇదొక ఉద్యోగార్థి ఇంటర్వ్యూ మాదిరి సాగినట్లు రైతు ప్రభాతవార్తకు వివరించారు. ఫెడరేషన్ వైపు ప్రశ్నలు ఇలా ఉన్నాయి. 1). మీరు పామాయిల్ మొక్కలు ఎప్పుడు నాటారు ? 2). అవి కాపు కాయడంలేదని మీకెప్పుడు తెలిసింది ? ఇవి హాఫ్‌టైప్ ప్లాంట్లేనని అసలు మీకెవరు చెప్పారు ? యాజమాన్య పద్ధతులు సరిగా చేశారా లేదా ? ఒకవేళ అవి హాఫ్‌టైప్‌ప్లాంట్లేనని ధృవపడ్డప్పుడు వాటిని పీకేస్తే..ఉచితంగా ఆరోగ్యకర మొక్కలు ఇస్తామని మావాళ్ళన్నారు కదా..మరి వాటిని ఎందుకు నాటుకోలేదు ? ఇవి మేనేజింగ్ డైరెక్టర్‌వారి ప్రధాన ప్రశ్నావళి. వాటికి రైతు కూడా ధీటుగానే సమాధానం చెప్పారు. వాటిలో మచ్చుకి కొన్ని చూద్దాం. మొక్కలు నాటాక మూడేళ్లు దాటితే తప్ప వాటి కాపు సామర్థ్యం బయటపడదు కదా. అప్పుడు గానీ తాను ఈ విషయాన్ని బయటకు చెప్పి దీని సంగతేంటో తెలుసుకునే అవకాశం వచ్చింది. ఇకపోతే హాఫ్‌టైప్ వే నని హార్టికల్చర్ వారే ధృవీకరించినప్పుడు ఇక సమస్య ఏముంది. అంతే కాదు తాను సరయిన యాజమాన్య పద్ధతులు అవలంబించకుంటే తోటలోని తత్తిమా మొక్కలు ఎలా ఆశించిన ప్రతిఫలాలిస్తున్నాయి. తాను నిర్లక్ష్యం వహించి ఉంటే అవికూడా కాపులేకుండా వీటిల్లాగే ఉండాలి కదా. అందువల్ల తాను ఎరువులు–నీటి పారుదల వంటి అంశాల్లో ఎలాంటి అశ్రద్ధా చేయలేదనేదానికి ఇదే ఆధారం. ఇక చివరిగా ప్రధానమైనది ఏమంటే..ఫ్రీగా మొక్కలిస్తామని ఫెడరేషన్ అవకాశం ఇచ్చినా ఎందుకు వేయలేదనేదే కదా. అలా అస్సలు వీలు కాదు. అప్పటికే తోటకు మూడున్నరేళ్ళ వచసొచ్చేసింది. అందువల్ల వాటి మధ్యలో ఈ చిన్న మొక్కలు నాటితే పెద్దవాటితో కలిసి ఇవి పెరగవు. ఇది వృథా ప్రయాస. ఇదీ స్థూలంగా ఆ రైతు ఇచ్చిన సమాధానాలు. సోమిరెడ్డి తరఫున ఆయన కుమారుడు హాజరయ్యారు. వారికి రైతు సంఘ ప్రముఖులు మహేశ్వరరెడ్డి–పుల్లయ్యలు తోడుగా నిలిచారు. ఇదీ ఇప్పటిదాకా ఉన్న పరిస్థితి. ఈ చర్చల తరువాత ఆయిల్‌ఫెడ్ ఏవిధమైన నిర్ణయం తీసుకుంటుందో తత్తిమా బాధిత రైతాంగమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నది.

# 'రెవెన్యూ' మంత్రి పొంగులేటి ఇలాకాలో రెవెన్యూ 'అవినీతి' లీలలు

(మొదటి పేజీ తరువాయి..)

అసలు భూమి లేని వాడికి భూమి ఉన్న రైతుగా చూపవచ్చు, అదిఇది కాకుంటే కౌలుదారిడిని పట్టాదారుడిగా నైనా చూపించవచ్చు... పట్టాదారుడిని అసలు భూమి లేని వాడిగా చూపవచ్చు, ఇది నేలకొండపల్లి లోని మండల తహసీల్దార్ కార్యాలయంలో నెలకొన్న అవినీతి దుర్భర దుస్థితి. రైతును బికారిగాను, అసలు ఏమిలేని బికారిని రైతుగా చూపే సత్తా వారికే ఉంది. అడిగే వారు లేకపోతే 'అమ్యామ్యాల'తో ఏమైనా చేస్తామనే తీరు ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయంలో నెలకొన్నది. 'ఆమ్యామ్యాలు' గుట్టుచప్పుడా కాకుండా అందిస్తే చాలు ఈ కార్యాలయంలో ఏపనైనా అవలీలగా జరిగిపోతుందనే ప్రచారం బహిరంగా వినిపిస్తోంది. 'నాభూమిని నాకు ఇప్పించండి మహాప్రభో' అని గత పదిహేడేళ్ళుగా నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగే విధంగా తిరుగుతున్నా ఓనిరుపేద రైతును పట్టించుకున్న దాఖలాలు ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయంలో మచ్చుకైనా కన్పించడం లేదు. 2018 నుంచి నేటి వరకు జిల్లా కలక్టర్, ఆర్‌డివో, నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా 'మానవత్వం' ఉన్న ఏఒక్క అధికారి కూడా సదరు నిరుపేద రైతుకు న్యాయం చేసే పరిస్థితి లేకపోవడం అత్యంత బాధాకరం. గత కొన్నేళ్ళ క్రితం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లోని 'రికార్డు' రూమును కొందరు గుర్తు తెలియని దుండగులు 'దగ్ధం' చేయడంతో, దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు అవినీతి స్వార్ధపరులైన అధికారులు తమ 'జేబులు దండి'గా నింపుకుంటున్నారనే ఆరోపణలు బాగా వినిపిస్తోన్నాయి. ఇక్కడి తహసీల్దార్ కార్యాలయం 'చేతివాటం లీలలు' క్రమక్రమంగా ఒక్కోటి బయటకు వస్తున్నాయి. గతంలో ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయంలో అవినీతికి పాల్పడిన ఓ తహసీల్దార్, ఓఎమ్మార్‌ై, ఒక డిటి, విఆర్‌ఓలను అవినీతి నిరోధకశాఖ అధికారులు 'రెడ్‌హ్యాండెడ్'గా పట్టుకున్నారంటే ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతి ఊట పరిస్థితి ఏమిటో అవగతం అవుతుంది. తండ్రి నుంచి వారసత్వంగా వస్తున్న భూమిని తమకు కేటాయించాలని ఓరైతును కాదని ఏకంగా 'కౌలుదారుడిని పట్టాదారుడిగా' మార్చిన రెవెన్యూ అవినీతి 'భాగోతం' ఇది. ఇందుకు సంభందించి బాధితుడు షేక్.మూసా స్థానిక 'ప్రభాతవార్త'కు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని చెరువుమాధారం రెవెన్యూ గ్రామ పరిధిలోని షేక్.హుస్సేన్ సాహెబ్‌కు సర్వే నెంబర్‌లు 1207/ఈ లో 1.20 ఎకరాలు, 1215లో/ఆ లో 3.02 ఎకరాలు, 1217/1 లో 1.01 ఎకరాల భూమి ఉందని చెప్పారు. సోదరుడు షేక్.గఫూర్‌సాహెబ్ వద్ద సర్వే నెంబర్‌లు 1215/ఇ లోఎకరం, 1217/1 లో 0.38 కలిపి 1.38 ఎకరాలను షేక్.హుస్సేన్ కొన్నారని చెప్పారు. మొత్తం 7.31 ఎకరాల భూమిని సాగు చేసుకుంటూ వచ్చారు.



కొన్నాళ్ళ తర్వాత ఆభూమిని తెలిసిన వారికే కౌలుకు ఇచ్చారు. ఆతర్వాత కొంత కాలంకు సదరు కౌలుదారులు ఆభూమిని సొంతం చేసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో షేక్.హుస్సేన్‌కు కౌలుదారుకు మధ్య భూతగాదాలు మొదలైంది.

ఇరువర్గాల మధ్య గొడవలు జరిగాయి. 2000 సంవత్సరంలో షేక్.హుస్సేన్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆయన భూమి వద్దే హత్య చేసినట్లు తెల్సింది. ఆతర్వాత షేక్.హుస్సేన్ వారసులు మోఖా మీదకు వెళ్తే కౌలుదారులు వారిని ఇబ్బంది పెడుతూ తీవ్ర భయాంధోళనలకు గురి చేసి వెళ్ళగొట్టారు. 2007లో నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లోని రికార్డులు భద్రపర్చే గదిని కొందరు 'దగ్ధం' చేయడంతో చాలా రికార్డులు అగ్నికి ఆహుతైనాయి. ఇదే అదనుగా చేసుకుని సదరు కౌలుదారుడు అప్పటి గ్రామ విఆర్‌వో సహాయంతో తమకు అనుకూలంగా రికార్డులను తారుమారు చేయించారు. చేతివాటం కల్గిన సదరు అప్పటి విఆర్‌వో కూడా వారికి పట్టాదారు పాసుపుస్తకాలను ఇచ్చారు. తమ భూమిని అక్రమంగా కౌలుదారుకు కట్ట బెట్టడాన్ని ప్రశ్నిస్తూ షేక్.హుస్సేన్ పెద్ద కొడుకు షేక్.మూసా పదిహేడేళ్ళుగా ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇంత జరిగినా అసలు వారసులకు న్యాయం చేయకపోగా సదరు రెవెన్యూ అధికారులు కౌలుదారుకే 'మద్దతు' పలుకుతుండటం విశేషం. భూమి రికార్డుల ప్రక్షాళన అనంతరం గతంలో జారీ చేసిన కొత్త పాసుపుస్తకాలలో ఇద్దరు అన్నదమ్ములకు చెరి 20 గుంటల భూమి మాత్రమే నమోదు చేసి పాసుపుస్తకాలను రెవెన్యూ అధికారులు ఇవ్వటం గమనార్హం. పహణీ రికార్డులలో నేటికి తమ తండ్రి షేక్.హుస్సేన్‌సాహెబ్ పేరే ఉన్నదని బాధితుడు

షేక్.మూసా చెప్పారు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలక్టర్‌కు ఎన్నో సార్లు విన్నవించుకున్నా న్యాయం జరగటం లేదని ఆయన ఆవేదన చెందారు. తమ భూమిని అన్యాయంగా పట్టా చేయించుకున్న వారి వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోయినప్పటికి వాళ్ళను పట్టాదారుగా చూపిస్తున్నారని షేక్.మూసా కన్నీటి పర్యంతమైనారు. తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని ఆయన తెలిపారు. ఈ విషయమై నేలకొండపల్లి మండల తహసీల్దార్ జే.మాణిక్‌రావును స్థానిక 'ప్రభాతవార్త' వివరణ కోరగా తాను కొత్తగా ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టానని, చెరువుమాధారం భూసమస్య తన దృష్టికి రాలేదని ఆయన తెలిపారు.

### దివ్యాంగ యువకుడు బావ్‌సింగ్‌ను

# హత్య చేసిన ఇరువురు అరెస్ట్

కామేపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం గోవిందాల గ్రామంలో దివ్యాంగ యువకుడు ఆలోత్ బావ్‌సింగ్‌ను హత్య చేసిన ఇరువురిని అరెస్ట్ చేసి రిమాండ్ ని మిత్తం ఖమ్మం కోర్టుకు పంపించినట్లు సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి, స్థానిక ఎస్సై బి.సాయికుమార్‌లు ఆదివారం తెలిపారు.ఈ నెల 26న బావ్‌సింగ్ కు రాత్రి వేళలో బాగా మద్యం తాపించి రాయి, కర్రతో కొట్టి చంపిన అదే గ్రామానికి చెందిన సభావత్ మల్సూర్, లకావత్ సుమన్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు వారు తెలిపారు.బావ్‌సింగ్ గ్రామంలో తమపై చెడుగా ప్రచారం చేశాడని, మహిళతో తిరుగుతున్నారని ఇంట్లో ఉన్నవారిని చూసుకోవడం చేతకాదని హేళన చేస్తూ తిట్టేవాడని,ఈ నేపథ్యంలోనే బావ్‌సింగ్‌కు బాగా మద్యం తాపించి రాయి, కర్రతో కొట్టి చంపామని మల్సూర్, సుమన్ అంగీకరించినట్లు తెలిపారు.వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన 2మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించినట్లు తెలిపారు.

# సరైన అభ్యాసానికి విద్యాలయాలే కీలకం...

### - నేర్చుకోవడంతోనే జీవితం ఫలప్రధమవుతుంది

### - పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా ఉంటే విద్యాభ్యాసన బాగుంటుంది

#### - ప్రతీనెలా మూడో శనివారం టీచర్లు, పేరెంట్స్ మీటింగ్- కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి ప్రభుదయాళ్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: పుట్టినప్పటి నుంచి మరణించే వరకు ఎదురయ్యే ఆయా అనుభవాల పరంపరే జీవితం.. ఆయా అనుభవాల నుంచి అనేక విషయాలు నేర్చుకుంటూనే ఉంటాము. నేర్చుకోవడంతోనే జీవితం ఫలప్రధమవుతుంది. నేర్చుకోవాలనే జిజ్ఞాస ఉండాలే కానీ ఎక్కడైనా ఎప్పుడైనా ఏదైనా నేర్చుకోవచ్చు. అయితే నేర్చుకునే క్రమంలో అది సరైనదా... ఉపయోగమా.. అనుయుక్తమా... అని వాటిని బేరీజు వేసుకోవాల్సి ఉంటుంది. అనాలోచితంగా ఏది పడితే అది నేర్చుకోవడం ఉపయుక్తం కాబోదు. ఖచ్చితంగా మన నైపుణ్యాలకు, వైఖరులకు అభ్యసనం సరిపడినదై ఉండాలి. ప్రకృతి నుంచి పుస్తకాల నుంచి అనేక విషయాలను నేర్చుకునే వీలుంది. నేర్చుకోవడాన్ని అభ్యసమంటారు. అభ్యాసనం అంటే పాత, కొత్త అనుభవాల సంశ్లేషణ ఫలితంగా జీవితాంతం అనుభవపు పూర్తి నూతన అమరిక అభ్యాసనం జీవితాంతం కొనసాగుతూ ప్రగతిశీలంగా ఉంటుందిపాక ముక్కలో చెప్పాలంటే అభ్యాసనం లేకుండా వ్యకినత జీవితంలో వికాసం ఉండదు. అందుకే సార్వత్రికమైనది. జీవితకాలమంతా పరిసరాల నుంచి, పుస్తకాల నుంచి పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి తోటి వారి నుంచి నేర్చుకోవాలనే తపన ఉంటే ఎకనకడైనా, ఎవరి నుండైనా, ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. నేర్చుకోవడానికి అవధులు లేవు. నేర్చుకుంటే అనవసరమైన భయాలు, ద్వేషాలు, అసూయలు, ఆందోళనలు నశిస్తాయి. జ్ఞానోదయం కలుగుతుంది. నేర్చుకోవాలనే తపన ఉంటే మొదట తల్లిదండ్రుల రనుంచి చుట్టుపక్కల వారి నుంచి సమవయస్క బృందాల నుంచి ఉపాధ్యాయుల నుంచి, సమాజం నుంచి అన్నింటి నుంచి నేర్చుకోవచ్చు. నేర్చుకుంటేనే కదా అభివృద్ది సాధించేది.

అభ్యసన ప్రక్రియలో పాఠశాలే కీలకం. పాఠశాలలో అభ్యాసనానికి సురక్షిత, ఆహ్లాద పూరిత పరిసరాలను విధిగా ఏర్పర్చాలి. లేనిచో విద్యార్థుల్లో అభద్రతా భావం చోటు చేసుకుంటుంది. అభద్రత భావంతో విపరీత ప్రవర్తనలు, ఆయా విబేధాలు చోటు చేసుకోవడంతో అభ్యాసనం అనుకునే రీతిలో జరగదు. అందుచే పాఠశాల సురక్షితమైన ప్రదేశగా ఉంటూ ఆహ్లాదకరమైన పరిస్థితులను కలినపంచాలి. పాఠశాల ప్రత్యేక రక్షిత ప్రాంతంగా ఉండాలి. ఆహ్లాదకరంగా ఆనందమయంగా సురక్షితమైందిగా పాఠశాల నిర్వహించబడాలి. అప్పుడే విద్యార్థుల అభ్యాసన ప్రక్రియలో ఇమిడి పోతుంటారు. ఫలితంగా ప్రయోజకులవుతుంటారు.

**- పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉండాలి..,..**

పిల్లలకు మంచి పరిశీలన స్వభావం ఉంటుంది. ఆహ్లాదకర సురక్షిత వాతావరణంలో వారు మితమైన ఆనందాన్ని పొందుతారు. ఇక్కడే చదువుకోవాలనే భావన కలిగించాలి. పరిశుభ్రతను విధిగా పాటిస్తే పిల్లలు ఆకర్షితులవుతారు. వ్యవస్థీకృతంగా పాఠశాల వాతావరణం ఉంటే మంచి గుణాలతో చక్కని అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించు కుంటారు. ఈ మేరకు పాఠశాలలో తగు రీతుల్లో ఆకర్షణీయమైన భౌతిక వాతావరణం ఏర్పర్చాలి.

**- పాఠశాల - భద్రత**

విద్యార్థులకు తమ పాఠశాల వాతావరణం తమకు భద్రత కల్పిస్తుందనే ధీమాను కలిగించాలి. అపరిచితులను పాఠశాలకు దూరంగా ఉంచాలి. ఏ సమయంలోనైనా ఉపాధ్యాయులు స్పందిస్తూ విద్యార్థులకు భరోసా కల్పించాలి. ఏ పరిస్థితుల్లోనైనా ఉపాధ్యాయులు తమకు సహాయకారిగా ఉంటారనే నమ్మకాన్ని విద్యార్థుల్లో పెంచితే ఇక వారు అభద్రతకు లోనుకాక ధైర్యంగా తమ అభ్యాసనాన్ని కొనసాగిస్తుంటారు.

**- విద్యార్థులు - తల్లిదండ్రులకు అవగాహన**

సురక్షిత, భద్రత గల పాఠశాల వాతావరణానికి వీలు కల్పిస్తూ వాటిని అనుసరించాల్సి న విధానాలతో విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. అపరిచితులను రానివ్వకపోవడం, పాఠశాల గేట్లు వేయడం, అనవసర వస్తువులను పదార్థాలను పాఠశాలకు తీసుకురానీయకపోవడం, పాఠశాల నియమాలు నిబంధనలను ప్రతీ నెలా మూడో శనివారం నిర్వహించే తల్లిదండ్రులు, టీచర్ల సమావేశంలో స్పష్టం చేయడం. పాఠశాల వ్యవహారాల్లో తల్లిదండ్రులు శ్రద్ధ వహించేలా చేయడం, మొదలైన విషయాల్లో స్పష్టమైన అవగాహన కలిగించాలి.

**- గృహం - పాఠశాల - సహకారం**

విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల విధానాలపై స్పష్టమైన అవగాహన కలిగించాలి. పాఠశాల వ్యూహాల్లో తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా తీసుకోవాలి. పాఠశాలలో, తరగతి గదిలో నిర్వహిస్తున్న రోజువారీ కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు విధిగా తెలియజేయాలి. తెలుసుకోవాలనే తపనను వారిలో పెంపొందించాలి. విద్యార్థుల ప్రగతి, పనితీరు పట్ల అభినందనలు తెలియజేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో పాలుపంచుకునేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలి. తల్లిదండ్రుల సహకారాన్ని పొందుతూ పరస్పర భావ వినిమయానికి సమావేశాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. బడిలో ఏం జరుగుతుందో అది తల్లిదండ్రులకు తెలియజేయాలి. అప్పుడే వారిలో విశ్వసనీయత పెరుగుతుంది.

**- క్రమశిక్షణ - మౌల్య విలువలు...**

పాఠశాల సురక్షితం అనటానికి క్రమశిక్షణే ప్రాతిపదిక. చక్కని క్రమశిక్షణ పాఠశాలకు పెట్టని కోటగా ఉంటుంది. పేరు ప్రఖ్యాతలు తెస్తుంది. ఎందుకంటే క్రమశిక్షణ లేని ఏ వ్యవస్థ రాణించదు. పాఠశాల చక్కని క్రమశిక్షణ విలువలను పాటించినప్పుడే విద్యార్థులు సంతోషంగా, సురక్షితంగా ఉంటారు. అందరూ క్రమశిక్షణ నిబంధనల అమలులో చిత్తశుద్ది కనపర్చాలి. అప్పుడే పిల్లలు ఆయా నిబంధనలకు లోబడుతుంటారు. పాఠశాలకు రావడంలో సమయపాలన పాటించడం, క్రమంగా రోజూ పాఠశాలకు హాజరుకావడం, శుభ్రమైన ఏకరూప దుస్తులతో రావడం, ఉపాధ్యాయులు, పెద్దలతో గౌరవంగా, సావధానంగా ప్రవర్తించం, వారి సూచనలు విధిగా పాటించాలి. పాఠశాలకు హాజరుకాని పక్షంలో సదరు విషయాన్ని వెంటనే క్లాస్‌టీచర్‌కు తెలియజేయాలి. తరగతి పని, ఇంటి పనిని క్రమంగా చేయాలి, ఎవరికీ దేనికీ హానీ, కీడు తలపెట్టకుండా మంచి భావనతో మెలగాలి.

**- క్రమశిక్షణ విలువలను పెంపొందిసేనత అభ్యసనం పట్ల శ్రద్ధ చూపుతారు : ప్రభుదయాళ్, ఎంఈఓ, కొత్తగూడెం**

ఇలాంటి క్రమశిక్షణగా విలువలను విద్యార్థుల్లో పెంపొందిస్తే వారు అభ్యసనం పట్ల శ్రద్ధను కలిగి ఉంటారు. క్రమశిక్షణ నియమాలు పాటించడంలో పాఠశాల యావతునత సిబ్బంది ఉమ్మడిగా కృషి చేస్తే విద్యార్థులు క్రమశిక్షణను ఉల్లంఘించరు.



కావున క్రమశిక్షణ విషయాల్లో నిరంతరం జాగరూకత ఆవశ్యకం. ఈ విధంగా విద్యార్థుల్లో స్వయం సన్నద్ధత, ప్రేరణ కలిగిస్తే అది అభ్యాసనంపై అత్యంత ప్రభావం చూపుతుంది. పాఠశాలను ఆహ్లాదకరంగా నిర్వహిస్తూ విద్యార్థుల్లో ప్రేరణను కలిగిసేనత పాఠశాల అభ్యసనం చక్కటి ఫలితాలను సాధిస్తుంది., విద్యార్థులంతా ప్రయోజకులవుతూ లక్ష్యం నెరవేరుతుంది.

## నేరాలు-దారుణాలు

### తోటి మిత్రులు ఒక్కటయ్యారు... భవిష్యత్తుకు భరోసా కల్పించారు



క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త): విధి నిర్వహణలో వారందరూ పోలీస్ కుటుంబాలు, ఉద్యోగ బాధ్యతల్లో కలిసిమెలిసి పనిచేశారు. అందరితో కలివిడిగా ఉండే సహచర ఉద్యోగి ఆకస్మాత్తుగా దూరమయ్యాడు, ఆయన్ని నమ్ముకున్న ఆ కుటుంబానికి దిక్కు ఎవరూ లేరు, దీంతో మానవతా హృదయంతో తాము అండగా ఉన్నామని నిరూపించారు. తలా కొంత చేయి వేసి పిల్లల భవిష్యత్తు కొరకు తమ వంతు చేయూతనిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 2003 బ్యాచ్‌కి చెందిన బానోతు కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు, భద్రాద్రి కొత్తగూడెం కుటుంబ సభ్యులకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తోటి బ్యాచ్ పోలీస్ సిబ్బంది తమ వంతుగా సహాయం అందించి ఆదుకున్నారు. ఆదివారం కూసుమంచి మండలం రావిశెట్టిగూడెం లో ఉంటున్న మృతుడు కుటుంబ సభ్యులను కలిసి ఆర్మీ రిజర్వ్ సివిల్ పోలీస్ సిబ్బంది సంయుక్తంగా చేయిచేయి కలిపి తలా కొంతవసూలు చేసి పిల్లల భవిష్యత్తు కొరకు భరోసా కల్పించారు. ఈ మేరకు మొత్తం రెండు లక్షల 40వేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందచేశారు. కార్యక్రమంలో సహచర ఉద్యోగులు బెల్లం సత్యనారాయణ, మామిడాల శ్రీను , మల్లేష్, గజేందర్, రాజు, విజయ్, కృష్ణ, రామయ్య, సోమరాజు, పకీర తదితరులు పాల్గొన్నారు.

### క్రీడాస్పూర్తి చాటిన విజేతలకు పథకాలు





క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త): క్రీడల్లో గెలుపోటములు సహజమని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు. ఆదివారం సిటీ పోలీస్ శిక్షణ కేంద్రం,పరేడ్ మైదానంలో సివిల్ ఎఆర్ శిక్షణ కానిస్టేబుళ్ళకు క్రీడా పోటీలు నిర్వహించారు. రెండు రోజులపాటు గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై క్రీడాకారులనుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ వివిధ ఈవెంట్లలో పోటీ స్పూర్తిని పెంచుకుంటూ విజేతలకు ట్రోఫీలు, పథకాలు అందచేశారు తొమ్మిది నెలల శిక్షణ కాలం రెండు నెలల్లో పూర్తికానున్న నేపథ్యంలో ఈ ఆటలపోటీలు ఉత్సాహాన్ని ఉపశమనాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని అన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరించి ఇదే టీమ్ స్పూర్తితో ముందుకు సాగుతూ ఉత్తమ ప్రతిభ కనపర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్‌కుమార్, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఏసీపీలు రవి, సాంబరాజు, ఆర్ఐ అప్పలనాయుడు, నాగుల్‌మీరా, సీఐలు హనూక్, రాజిరెడ్డి, రమేష్, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### నలుగురికి సెల్‌ఫోన్లు అప్పగింత







క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త): నగరంలోని ఇటీవలి కాలంలో వివిధ కారణాలరీత్యా సెల్‌ఫోన్లు పోగొట్టుకొని పోలీసులు ట్రేస్ చేసిన కేసుల్లో దొరికిన వాటిని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్లో ఆదివారం అప్పగించారు. పోయిన ఈ నాలుగు ఫోన్లను 4 వ్యక్తులను పిలిపించి సిఐ భానుప్రకాశ్ సమక్షంలో ఎస్ఐ వరాల శ్రీనివాస్ వారి వారి పేర్లు నమోదు చేసుకుని స్వాధీనం చేసుకున్న వాటిని తిరిగి అందచేశారు. సెల్‌ఫోన్ పోగొట్టున్న వారిలో ఎల్రక్టానిక్ మీడియా, మీడియా ఫోటోగ్రాఫర్‌లు ఉన్నారు




# అంతా కమర్షియలే

**-ఉమ్మడి కుటుంబాల ఉనికేది ..?**

**-ఆనాటి ఆత్మీయతలే లేవు**

**-ప్రేమపాశం నానాటికి కరువు**

**-అనుబంధాలే భావబంధాలై వెలుగేదెన్నడో ..?**

**-మనుషులు మారే దెన్నడూ ..?**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఒకప్పుడు మనుషుల మధ్య ప్రేమానురాగాలు ఆత్మీయత సంబంధాలు ఉండేవి. కుటుంబం అనగా భార్య, పిల్లల సమూహాం. ఉమ్మడి కుటుంబం అనగా ఒకే గృహంలో రెండు లేక అంతకంటే ఎక్కువ కుటుంబాల సమూహం పూర్వ కాలం నుంచి భారతదేశ కుటుంబవ్యవస్థ ప్రధానంగా ఉమ్మడి కుటుంబవ్యవస్థ. సాధారణంగా ఉమ్మడి కుటుంబవ్యవస్థల్లో ఇంటి నిండా నాయనమ్మ, అమ్మమ్మ, తాతయ్య, అత్తమామ, పిన్నిబాబాయ్, మామయ్య అత్తయ్య, భార్యభర్తలు పిల్లలు, వదినే, మరదలు, చిన్న, అన్నదమ్ముళ్ళతో ఇంటిని నిండా కుటుంబసభ్యులతో కళకళలాడుతూ అందరూ కలిసి మెలిసి ఉండేవారు. వసుదైక కుటుంబం యొక్క ఘనత చాటిచెప్పిన దేశం మనది. ఒకప్పుడు ఎటు చూసినా ఉమ్మడి కుటుంబాలతో సమాజం మొత్తం కలిసికట్టుగా కుటుంబం లాగా ఉండేవారు. ప్రస్తుత కాలంలో ఎక్కడో అరకొర గ్రామాలలో ఎత్తిన తండాలలో అక్కడక్కడ తప్ప ఎక్కడ ఉమ్మడి కుటుంబాల జాడ కనబడుట లేదు. ప్రస్తుతం మారుతున్న సమాజం వల్ల పెరుగుతున్న ఇంటర్నెట్ సౌకర్యం వల్ల గ్రామాలలో సైతం పెనుమార్పులు సంభవించి నాటి ఆప్యాయతలు కనుమరుగై నేడు సెల్‌ఫోన్‌ల ద్వారా ఆప్యాయతలను పెంచుకునే



మోజులో పడి ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి. ఆనాడు ఏ ఇంట్లో చూసినా పండుగలు, శుభకార్యాలతో కళకళలాడుతూండేవి. మారుతున్న కంప్యూటర్ యుగానికి అనుకూలంగా మనిషి వేరే గ్రహానికి రాకెట్లు పంపడంతో పాటు ప్రపంచానికి తెలియని ఎన్నో విషయాలను కనుగొంటూ సృష్టిని ప్రతి సృష్టి చేసే స్థాయికి ఎదిగాడు. కానీ ఈ క్రమంలో అనురాగాలు, ఆత్మీయతలు ప్రేమానురాగాలు అనుబంధాలు మరిచారు. మనిషి జీవన పరిస్థితిని గమనిస్తే ఒకే ఇంట్లో పెరిగిన వాళ్లు ఒకే ఒడిలో చదివిన వాళ్ళు కానీ వయస్సు పెరిగే కొద్ది వారి ఆలోచన విధానాలలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కారణం మారుతున్న కాలంతో పాటు రోజుకు మనిషిలో పెరుగుతున్న స్వార్థం. చిన్నతనంలో కలిసి ఉంటే కలదు సుఖం అని చెప్పేవారు మన వెనుకటి వాళ్ళు. కానీ నేడు దానికి భిన్నంగా కలుస్తుంది. కలహాలు పెంచుకోవడం కన్నా విడిపోయి సంతోషంగా ఉండడమే మేలు అనుకునే రీతిలో ఉన్నారు. ఒకప్పటి ఉమ్మడి కుటుంబంతో పోల్చి చూస్తే వ్యత్యాసం కనపడుతుంది. వెన్నెల రాత్రుల్లో వెన్నెల రాత్రుల్లో చందమామ కథలు చెప్పుకునే వారు వేసవి సెలవులు వచ్చాయంటే ఇంటిల్లిపాదిని ఒక దగ్గరికి చేర్చేవారు మన పెద్దోళ్లు. ఏ పండుగకు ఏ తీపి వంటకం చేయాలో ప్రస్తుతం చెప్పేవారు కరువయ్యారు. దీని కారణం నేటి తరానికి కథలు చెప్పడానికి ట్యాబులు, సెల్‌ఫోన్‌లు, యూట్యూబ్‌లు, వేసవి సెలవులు వస్తే క్రాస్‌కోర్సులు, పండుగలు వస్తే తినడానికి రెస్టారెంట్లు, తిరగడానికి షాపింగ్ మాల్‌లో ఉన్నాయి. అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యల అవసరమే లేదు. వారు పంచే ప్రేమ, ఆప్యాయతలతో పనిలేదు. వారి ఆలోచనలకు విలువలేదు. పెద్దతనానికి గౌరవం లేదు. అందుకే ప్రస్తుత సమాజంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయి. అనాధ వృద్ధాశ్రమాలు పెరుగుతున్నాయి. చారిత్రాత్మక సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు పరిచయం చేస్తూ పాత తరానికి కొత్త తరానికి వారధిగా నిలవాల్సిన వారు నేడు వృద్ధాశ్రమాల పాలవుతున్నారు. ఒకానొక ఆర్థిక వేత్త మానవుని యొక్క అన్ని బంధాలు వ్యాపార బంధాలే అన్నాడు. ఉన్నన్ని రోజులు తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుతూ పూజిస్తూ ఉండాలి.

**-ఉమ్మడి కుటుంబం వల్ల కలిగే ఉపయోగాలు తెలిస్తే ఎవరు విడిపోరు :** ఉమ్మడి కుటుంబంలో పుట్టి పెరిగిన పిల్లలకు చిన్నప్పటి నుంచి కుటుంబం యొక్క విలువలు, అలాగే పెద్దలను ఎలా గౌరవించాలనే విషయాలు గురించి తెలుస్తాయి. తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగ నిమిత్తం బయటకు వెళ్ళే చిన్నారుల అలన పాలన చూసుకోవడానికి ఇంట్లో పెద్దవారు ఉంటారన్న భరోసా ఉంటుంది. ఆర్థిక విషయంలో కూడా ఒకరికొకరు ఎంతో సహాయంగా ఉంటారు. ఉమ్మడి కుటుంబం పెరగడం వల్ల ఒకరి ప్రేమ పట్ల మరొకరికి ప్రేమానురాగాలు ఉంటాయి. ఉమ్మడి కుటుంబంలో అన్ని వయస్సుల వారు ఉండడం వల్ల పెద్దలను ఎలా గౌరవించాలో తెలుస్తుంది. దీంతో సమాజంలో కూడా మనల్ని మనం గౌరవించుకోబడతాం, ఉమ్మడి కుటుంబంలో జీవించడం వల్ల ఇంట్లో పెద్దవారితో కాస్త సమయం గడపడమే వారి జీవితంలో ఎదుర్కొనుటువంటి వరదలకు తెలుసుకుని మన జీవితంలో అలాంటి పొరపాట్లు చేయకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. అలాగే కొన్ని కట్టుపాట్లు సంస్కృతి సంప్రదాయాలను కూడా మర్చిపోకుండా ఉంటాం. సమాజానికి చూపించే ఆదర్శం...! విరబూసిన పూలవనంలో పరిమళం సౌరభం ...!

## గిరిదర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



30వ సెప్టెంబర్ తేదీ సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖ ఐటిడిఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటిడిఏ సమావేశ మందిరంలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## నిర్మాణం పూర్తి అయిన అర్హులకు డబుల్‌బెడ్‌రూంలను అందజేయాలి

**-సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులైన వారందరికి ఇవ్వాలని సీపీయం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం కుర్రాజులగుట్ట, డబుల్‌బెడ్‌రూం ( కేసీఆర్ కాలనీ) కొమరం భీమ్ శాఖ మహాసభల ప్రారంభం సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ పాలకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణంలో జాప్యం చేసి ప్రజలకు పంపకం చేయకుండా వదిలేశారని విమర్శించారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికి వాటి అమలును పూనుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇండ్లు నిర్మించుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని ప్రకటించిందని అనేకమంది పేదలు సొంత ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం ఆ పథకాన్ని ప్రారంభించాలని ఆయన కోరారు. భద్రాచలం పట్టణంలో నిర్మాణం పూర్తయిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులైన పేదలకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మహాసభ ప్రారంభానికి ముందు పార్టీ పతాకాన్ని పార్టీ సీనియర్ సభ్యులు, మాజీ వార్డు కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, వై.వెంకట్రామారావు, పారెల్లి సంతోష్‌కుమార్‌లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సభలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పుస్లెల జ్యోతి, కుంజా శ్రీనివాస్, శాఖ కార్యదర్శిలు కాపుల లక్ష్మి, సున్నం ప్రవీణ్, పార్టీ సభ్యులు కాపుల దుర్గారావు, కుంజా విజయ, సుబాష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల దేవాలయంలో సంప్రోక్షణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఆదివారం సంప్రోక్షణ కార్యక్రమాన్ని ఆలయ పండితులు నిర్వహించారు. దేవాలయంలో పనిచేసిన మాజీ ఉద్యోగి, పర్ణశాల గ్రామవాసి దోసంగి శ్రీరామ్మూర్తి (73) అనారోగ్యంతో మృతిచెందాడు. దేవాలయం సమీపంలోనే మృతదేహం ఉండడం వల్ల మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించేంత వరకు దేవాలయ తలుపులు మూసి దర్శనాలు నిలిపివేశారు. అనంతరం సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం 4 గంటల తరువాత భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించారు.

## గోదావరి కరకట్టను పటిష్ట పరచాలి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




ప్రతి సంవత్సరం వస్తున్న వరదల ముంపు నుంచి భద్రా చలం పట్టణానికి కాపాడడం కోసం గోదావరి కరకట్ట ఎత్తు పెంచి కరకట్టను పటిష్ట పరిచి స్లూయిస్‌లను వెంటనే మరమ్మత్తులు చేయాలని సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ అంబా సత్రం శాఖ మహాసభ సందర్భంగా ఆయన పాల్గొని సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. భద్రాచలం పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని, డంపింగ్ యార్డ్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సీపీయం దశల వారీ పోరాటాలు చేసిందని, గుర్తు చేశారు. భవిష్యత్తుఁ భద్రాచలం పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తామని చెప్పారు. మహాసభ ప్రారంభ సూచికంగా పార్టీ అరుణ పతాకాన్ని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బి.నర్సారెడ్డి ఎగురవేశారు. ప్రజలను ఉద్దేశించి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు ప్రసంగించారు. మహాసభకు చామకూరి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఎంపీ నర్సారెడ్డి మాట్లాడుతూ .. ప్రాంతంలో పార్టీని మరింత బలోపేతంగా తయారు చేయటమే మహాసభ కర్తవ్యమని ఆ దిశగా ఈ మహాసభ తీర్మానాలు చేస్తుందని చెప్పారు. మహాసభ ప్రారంభ సూచికంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సభలో వార్డు కన్వీనర్ చుక్కా మాధవరావు, శాఖ కార్యదర్శులు ధనలక్ష్మి, హైమావతి మేరీ, లక్ష్మీ, రమణయ్య, లక్ష్మయ్య, సీతమహాలక్ష్మి, మోహనకుమారి, ఉమా, భద్రమ్మ, పాల్గొన్నారు.


## వేగవంతంగా సాగుతున్న మంచినీటి పైపులైన్ పనులు

*సారపాక, ప్రభాతవార్త ::*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పట్టణానికి నూతన పైపులైన్ మంజూరు కావడంతో ఆదివారం సెలవు దినం అయినప్పటికి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ పైపులైన్ వేసే మార్గంలో ఉన్నటువంటి పలు షాపులు, ఇండ్లు అడ్డు రావడంతో మంచినీటి పథకం కావడంతో అందరి ఆమోగ్యంతో పైపులైన్ మార్కింగ్ స్థానంలో జేసీబీ సాయంతో వెంటనే కూల్చడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి మహేష్ అన్నారు. పైపులైన్ పూర్తి చేసిన తరువాత వాటిపై ఎలాంటి కన్‌స్ట్రక్షన్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సారపాక ప్రాంతంలో ఫుట్‌పాతులను ఆక్రమించిన ఆర్ అండ్ బీ ప్లేస్‌లపై ఆక్రమణలు చేసి షాపులు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సారపాక ప్రాంతానికి రక్షిత మంచినీటిని అందించడమే లక్ష్యంగా పైపులైన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. నాణ్యమైన పైపులతో పైపుల నిర్మాణం ఉంటుందని వెల్లడించారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ కమలహాసన్‌రెడ్డి ఆదేశానుసారం ఆదివారం పట్టణంలో నిర్వహించిన గంజాయి స్పెషల్ డ్రైవ్‌లో ఖమ్మం ఏఈఎస్ కే.తిరుపతి ఆధ్వర్యంలో ఇద్దరు వ్యక్తులు ఒక కారులో గంజాయిని తరలిస్తుండగా పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 20 కేజీల గంజాయి, ఒక కారు, రెండు మొబైల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ రహిమున్నీసాబేగం తెలిపారు. ఈ దాడులలో ఎస్సై అల్లూరి సీతారామరాజు, హెడ్‌కానిస్టేబుల్ అలీం, వీరబాబు, కే.బాబు, లలిత, ఆర్.రాకేష్, ఎం.కిరణ్‌కుమార్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బీజేపీ, ప్రధాని మోడీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



**పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:**
బీజేపీ పార్టీపై, ప్రధానమంత్రి నరేంద్రమోడీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. పాల్వంచలోని శ్రీనగర్‌కాలనీలో ఉన్న పొనిశెట్టి నివాసంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై, వారి కుటుంబ సభ్యుల ఇళ్ల మీద వారి వ్యాపార సంస్థలపై ఈడీ దర్యాప్తు చేస్తుంటే ఆ విషయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు సమావేశాలు పెట్టి బీజేపీ పార్టీ ప్రధాని మోడీ కావాలని ఈడీ దాడులు చేయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో ఆరు నెలల క్రితం పొంగులేటి విషయంలో ఈడీ కేసు నమోదు చేసిందని మంత్రి అబ్బాయి కోట్ల విలువ చేసే విదేశీ చేతి గడియారాల విషయంలో, డబ్బులు హవాలా విషయంలో కేంద్రం దర్యాప్తు సంస్థ అయిన ఈడీకి ఫిర్యాదులు అందాయని, అందుకే దాడి చేశారని, కావాలని ఎవరు దాడులు చేయించలేదన్నారు. అసలు ఈ విషయంతో తమ పార్టీకి కానీ, ప్రధానికి కానీ ఎలాంటి సంబంధం లేదని, ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెప్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ఒక లాగా లేకపోతే మరోలాగా మాట్లాడుతుందని, మరి ఈ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రత్యక్షంగా మోడీ గారు ఈడీని రాష్ట్ర మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై దర్యాప్తుకు పొమ్మని చెప్తుంటే వీరు విన్నట్లు చూసినట్లు మాట్లాడుతున్నారని, ఇది కరెక్టు పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శ్రీధర్, టేకులపల్లి మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీ, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ, పాల్వంచ మండల అధ్యక్షుడు పోలోజు క్రాంతి, ములకలపల్లి మండల అధ్యక్షుడు గుగులోత్ శంకర్, పాల్వంచ పట్టణ ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, మాదారపు లక్ష్మణ్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్, గుండు రాజు, వెంకటేష్, శ్రీను, కిట్టు, సీతారాములు, నరేష్, విక్కీ, సత్యంలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సీపీఐలో చేరిన పలువురునాయకులు



**చుంచుపల్లి, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**
స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో మండలంలోని రామాంజనేయ కాలనీ పంచాయతీని అభివృద్ధి చేసుకుందామని, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మండలంలోని రామాంజనేయ కాలనీ పంచాయతీ మాజీ సర్పంచ్ సరిత, నాయకులు జ్ఞానమూర్తి, నల్ల రాము తదితరులు సీపీఐలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని, తద్వారాపాఈర్టని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎమ్మెల్యే నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి వైపు పయనిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు, రాంజీ, యాండ్ర మహేష్, నగేష్, మేడి అజయ్, బషీర్, ఎర్ర యాకూబ్, ఎండీ యాకూబ్, జానకీరాం, జాఫర్, భాగం మహేశ్వరరావు, మాధవరావు, భాగం కృష్ణ, రామారావు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## టీజీ వెంకటేష్‌కు సన్మానం

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**



తిరుపతిలో కాశీ అన్నపూర్ణ సత్రం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆదివారం ఆర్యవైశ్య ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. రెండు తెలుగు రాష్ట్రాల వైశ్య ప్రముఖులు, రాజకీయ వారసున్ని కూడా ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు టీజీ వెంకటేష్‌ను అత్తులూరి ట్రస్టు చైర్మన్, ఆర్యవైశ్య మహాసభ ప్రముఖుడు అత్తులూరి ఉమా మహేశ్వరరావు, రాష్ట్ర దాల్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్, ఆర్యవైశ్య సత్రం కొత్తగూడెం కార్యనిర్వాహక సభ్యుడు కొదుమూరి శ్రీనివాసరావులు అభినందనలు తెలిపారు.

## ప్రాజసేవకుడు రామలక్ష్మణులు లేనిలోటు తీర్చలేనిది



**చుంచుపల్లి, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**
ప్రజాసేవకు అంకితమై వారి కష్టాలు, ఇబ్బందులు తీర్చేందుకు నిరంతరం శ్రమించే వ్యక్తి రామలక్ష్మణులని, అలాంటి ప్రజానాయకుడిని కొత్తగూడెం పట్టణం కోల్పోవడం బాధాకరమని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ ప్రముఖులు, ప్రజానాయకుడు రామలక్ష్మణులు సంస్మరణ సభ కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం జరిగింది. రామలక్ష్మణులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాహితం కోరుకొని వ్యక్తుల్లో రామలక్ష్మణులు ఒకరని, కుటుంబ బాధ్యతకంటే సమాజ శ్రేయస్సు కే ప్రాధాన్యత ఇచ్చే వ్యకినత రామలక్ష్మణులని ఆయన లేనిలోటు తీరనచలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ప్రథమ కార్యవర్గ సమావేశం



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**
జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా దారా రమేష్ గెలిచిన తర్వాత ప్రథమ కారర్యవర్గ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా జనరల్ సెక్రటరీ ఏలూరి నగేష్, ఇల్లెందు మండల అధ్యక్షుడు పొద్దుటూరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అరవేపల్లి రాధాకృష్ణ, యువజన అధ్యక్షుడు అనుబాబు పర్యవేక్షణలో ఇల్లెందులో జరిగిన ఈ ప్రథమ కార్యవర్గ సమావేశంలో జిల్లాలో ఇప్పటి వరకు జరిగినవి, జరగాల్సినవి తెలియజేశారు. పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ మండల కమిటీని ప్రకటించారు. చలువాది ట్రస్టు అధ్యక్షుడు చలువాది ప్రకాష్‌ను మండల అధ్యక్షుడిగా, సెక్రటరీగా బచ్చు శ్రీనివాస్, ట్రెజరర్‌గా గూడెపు శ్రీనివాస్‌కు ఘనంగా సన్మానించారు.

## అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రైనీ ఇంటర్నల్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష



**కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రైనీ (ఎలక్ట్రికల్), టీఅండ్ఎస్ గ్రేడ్ సీ పోస్టుల భర్తీ కోసం అంతర్గత అభ్యర్థులకు ఆదివారం స్థానిక మహిళా కాలేజీలో రాత పరీక్ష నిర్వహించారు. ఆదివారం ఉదయం నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 25 పోస్టుల భర్తీ కోసం 170 మందికి హాల్ టిక్కెట్లు జారీ చేయగా 161 మంది పరీక్ష రాశారు. 9 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షా కేంద్రాన్ని జీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, జీఎం విజిలెన్స్ ప్రసాదరావులు పర్యవేక్షించి పరీక్ష పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరు మోసపోవద్దని సూచించారు. పరీక్షా ఫలితాలను ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్‌సైట్‌లో, హెడ్డాఫీస్ వద్ద నోటీసు బోర్డు ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారరు. వారి వెంట డీజీఎం పర్సనల్ వేణుగోపాలరావు, విజిలెన్స్ ఆఫీసర్ రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ప్రకాశరావు, డీవైపీఎంలు డి.నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ చంద్రశేఖర్, సీనియర్ పీవో ఎండీ అబ్దుల్ హసీంపాషా, ప్రిన్సిపాల్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అధికారులకు పట్టని ప్రభుత్వ ఆస్పత్రి...

### - మందుల కొరత, రోగుల ఇబ్బంది



**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం మూలంగా డ్రైనేజీ నుంచి వచ్చే మురుగునీరు ఆస్పత్రి ప్రాంణంలో ప్రవహించడం వల్ల విపరీతరమైన దుర్వాసన వస్తుంది. అధికారులకు ఇది పట్టింపే లేదా అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఆస్పత్రిని సందర్శించారు. రోజూ సుమారు 600 మందికి పైగా అవుట్ పేసెంట్లు వచ్చే ప్రభుత్వ ఆస్పత్రిలో సరైన డాక్టర్లు లేక ఉన్న డాక్టర్లు కూడా సమయానికి రాక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో మందులు లేక నొప్పులకు వాడే డైక్లోఫీనాక్ లాంటి ఇంజెక్షన్లు కూడా లేక రోగులకు కట్టడానికి బానయండేజ్‌లు కూడా లేకపోవడం మరీ దారుణమన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యల గురించి ఎన్నిసార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, వినయ్, అబ్దుల్ హరికృష్ణ, తరుణ్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.?




**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 - ప్రభాతవార్త:**
సీపీఎం పార్టీ శాఖల మహాసభల సందర్భంగా స్థానిక హనుమాన్‌బస్తీలో జరిగిన బహిరంగ సభకు శాఖ కార్యదర్శి ఎన్ఎస్ రాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా సీపీఎం జెండాను సీనియర్ నాయకులు భూక్యా బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ... ప్రజాపాలన పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల కాలంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం కారణంగానే ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. మాయమాటలతో కాలయాపన చేయడానికి చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తిరగబడ్డ తెలంగాణగా మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. దేశానికే తలనొప్పిగా మారిన మతోన్మాద సమస్యలు పరిష్కారం కావాలంటే అందరూ సమానమైన సమాజంలో ముందుకు సాగాలంటే ఎర్ర జెండా వల్లనే సాధ్యమని అన్నారు. కమ్యూనిజం పని అయిపోయిందని, ఎర్ర జెండా ఎక్కడా లేదని, ఎన్నికల్లో ఇక పని అయిపోయిందని, అన్నటువంటి నోర్లు మూసుకొని విధంగా నేడు ఎర్ర జెండాను శ్రీలంకాలో ఎగురవేసి దేశానికి తలమానికంగా నిలిచిన చరిత్ర నేడు ఉందని అన్నారు. అనేక సమస్యలు, సంక్షోబాలు ఎదుర్కొంటూ ప్రజల పాలన ప్రజాస్వామ్య యుతంగా చేయలేని స్థితిలో ఉన్నటువంటి వ్యవస్థలో మార్పు రావాలని కోరుకున్నజనం నేడు ఎర్రజెండా వైపు చూసి అధికారం కట్టబెట్టారని అన్నారు. ఏనాటికైనా దేశానికి ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా ఒక్కటే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, శ్రీనివాస్, భూక్యా రమేష్, సూరం ఐలయ్య, వెంకటేశ్వరరావు, గుగులోత్ సక్రాం, రాజ్‌కుమార్, వాణి, హరి, గిరి, రాంచరణ్‌లు పాల్గొన్నారు.

# ప్రకృతికి మనం సహకరిస్తే... ప్రకృతి మనల్ని కాపాడుతుంది

కొత్తగూడెం టౌన్, ~ (ప్రభాతవార్త): మనకు అందనంత స్థాయిలో, విభిన్న రంగాల్లో తన ప్రతిభని కనపరుస్తూ సామాజిక సాహిత్య రంగాల్లో ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేస్తున్న జయరాజును, ఆ ప్రకృతి నిండు నూరేళ్లు కాపాడుతుందని బాలోత్సవ్ జాతీయ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రమేష్‌బాబు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై స్థానిక ప్రకృతి ఆశ్రమంలో చికిత్స పొంది తిరిగి వెళ్తున్న సందర్భంగా ఆదివారం బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు బుద్ధిజం ను, ప్రకృతి ప్రేమను సమాజంలోని కిందిస్థాయి వరకు అర్థమయ్యేలా, పాటలు రాసూనత పాడుతూ సాధారణ ప్రజల మనసులను దోచుకున్న కవి జయరాజు అన్నారు.



అనంతరం కవి జయరాజు మాట్లాడుతూ... ఇటీవల అనారోగ్యానికి గురైన తనకు కొత్తగూడెంలో ప్రకృతి ఆశ్రమంలో హెచ్‌ఆర్ సుగుణారావు ప్రకృతి వైద్యం అందించారని ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. కొత్తగూడెంలో తనకున్న మిత్రులు చూపిన ఆత్మీయత, అనురాగాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల కృష్ణయ్య, మొక్కల వెంకటయ్య, డాక్టర్ కనకరాజు, పురుషోత్తంరావు, రమేష్‌కుమార్



మక్కడ్, గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటపుల్లయ్య, సుగుణారావు, కొచ్చర్ల కమలారాణి, ఏజీఎం గోనె శ్రీకాంత్, ముస్తఫా, ఆనంద్, మాజీ జెడ్పీటీసీ వసంతక్క, బాలశౌరి, యెర్రా కామేష్, నాగ సీతారాములు, సింగ్ ఉపేందర్, మారపాక రమేష్, గాయకులు వెంకట ముత్యం, తుంపురి శివ, మాజీ ఎంపీటీసీ శిరీష, సాగర్, మంగతాయి, శోభారాణి, లక్ష్మీ, మొక్కల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదువులు కేటాయింపుల్లో లంబాడీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

కొత్తగూడెం టౌన్, ~ (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు జిల్లాలో నామినేటెడ్ పదవుల కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని, కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కూడా లంబాడీలకు కేటాయించాలని లంబాడీల ప్రజా సంఘాల ఐక్యవేదిక జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక పీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి వంద శాతం రిజర్వేషన్లు గిరిజనులకు కలిపించి గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని



లంబాడీలకు మంత్రిపదవి ఇచ్చి ప్రభుత్వంలో భాగస్వాములను చేయాలని కోరారు. గిరిజన గ్రామ పంచాయతీలను కలుపుకొని జిల్లా కేంద్రంగా మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చర్యను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వం తక్షణమే ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి వంద శాతం రిజర్వేషన్లు గిరిజనులకు కల్పించి గిరిజన చట్టాలకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వంపై త్వరలో లంబాడీలు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి ఉద్యమానికి సిద్ధమవుతారని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు గుగులోత్ రాజేష్ నాయక్, రమేష్ నాయక్, బానోత్ లాలసింగ్ నాయక్, ధరావత్ సురేష్, మాలోత్ శివా నాయక్, లావుడ్యా ప్రసాద్ నాయక్, కేశవ్ నాయక్, జుంకీలాల్ నాయక్, లాలు నాయక్, రాములు నాయక్, బాలకృష్ణ చౌహాన్, రత్నాకర్, కాన్షీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

### రైతు రుణాలు తక్షణం మాఫీ చేయాలి

ములకలపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో వెంటనే జమ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వికె రామవరంలో ఆదివారం జరిగిన పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 మాసాలు పూర్తయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అయిన రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో



జమకాక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా అందజేయాలని అన్నారు. అదే విధంగా రూ.2 లక్షలు దాటిన రైతులకు రుణాలు మాఫీ కాకపోవడంతో చిన్నకారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రూ.2లక్షల పై బడి ఉన అప్పును జమచేస్తేనే రూ.2లక్షల లోపు రుణాలు మాఫీకి వర్తిస్తుందని చెబుతుండటంతో రైతులు అయోమయం చెందుతున్నారని కొంతమంది మరో దగ్గర అప్పులు చేసి జమ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కావున రూ.2లక్షల పై ఉన్న రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరావు, మాలోత్ రావూజా, ఊకంటి రవికుమార్, సోయం కృష్ణ, బుల్లెమ్మ, కుంజా భాస్కర్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు జిల్లా కార్యదర్శిగా బి రవి

ములకలపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త): పిఆర్‌టియు సంఘ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలానికి చెందిన బి రవి ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కేంద్రం కొత్తగూడెం శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పిఆర్‌టియు సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘ ఎన్నికల్లో అధ్యక్షులుగా డి వెంకటేశ్వరరావు నియామకం కాగా ములకలపల్లి మండలంలోనిఐ సీతయ్యగూడెం యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా



పనిచేస్తున్న డి రవి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించి పూలమాలతో సత్కారం చేశారు. అదే విధంగా జిల్లా కమిటీలో జిల్లా మహిళా ఉపాధ్యక్షులుగా జెడ్పీహెచ్ఎస్ పొగళ్ళపల్లికి చెందిన కళావతి, కొబ్బరిపాడు ఎంపిపిఎస్‌కు చెందిన కె రామస్వామి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇలా మండలం నుండి ముగ్గురు జిల్లా కార్యవర్గంలో ఎన్నిక కావడం పట్ల వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పిఆర్‌టియు అధ్యక్షులు పూర్ణ, సీతారాం, ఇతర సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీఎం మండలశాఖ కార్యదర్శిగా రాయిరాజా

చండ్రుగొండ, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త): సీపీఎం చండ్రుగొండ శాఖ కార్యదర్శిగా రాయిరాజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఎం గ్రామశాఖ నాలుగో మహాసభ ఆదివారం వంకాయల పాటి శ్రీనివాసరావు నగర్ దాసరి సీతారాముల ప్రాంగణంలో ఎస్‌కే నాగుల్‌మీరా అధ్యక్షతన జరిగింది.



ఈ సమావేశంలో లిక్కి బాలరాజు పాల్గొన్నారు. జాతీయ, అంతర్జాతీయ, స్థానిక రిపోర్టును ప్రవేశపెట్టారు. ప్రజలు కమ్యూనిస్టుల వైపు ఆలోచిస్తున్నారనడానికి శ్రీలంకలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం శుభ పరిణామం అన్నారు. సీతారాం ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమాలకు, పేద ప్రజలకు తీవ్రమైన నష్టం అని అన్నారు. ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇంటి స్థలాలు కావాలని, ప్రధాన సెంటర్‌లో మూత్రశాలల, లైబ్రరీ ఏర్పాటు చేయాలని తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం నూతన కార్యదర్శి ఎన్నికలో రాయిరాజాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐలూరి రామిరెడ్డి, పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, గుగులోతన శోభన్‌బాబు, వీరభద్రరావు, మిర్యాల మోహన్‌రావు, నాగేశ్వర్‌రావు, అబ్దుల్ రెహమాన్, అప్పాడి నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

# నేడు కలెక్టరేట్‌తో ప్రజావాణి

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త): ఈ నెల 30వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చి తమ విజ్ఞప్తులు అందజేయాలని పేర్కొన్నారు.

# ఐడీవోసీ ఆవరణలో నేడు ముగ్గుల పోటీలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త): స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ స్వచ్ఛతాహీ సేవా 2024లో భాగంగా సోమవారం ఉదయం 9.30 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఆర్‌డీవో విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా సంఘ సభ్యులకు రూరల్, మెప్మా, ఐసీడీఎస్, ఐడీవోసీలో ఉన్న మహిళా ఉద్యోగులకు ఈ పోటీలు ఉంటాయని, ముగ్గు, రంగులతో కలిసి థీమ్‌తో కూడి ఉండాలని, స్వచ్ఛతే సేవ, స్వచ్ఛదనం పచ్చదనం, తడి చెత్త, పొడిచెత్త వేరు చేసే విధానం, ఎరువు తయారీ విధానం తదితర వాటిపై ముగ్గులు ప్రదర్శించాల్సి ఉంటుందని, ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని, ఆసక్తి ఉన్న మహిళల వివరాలను ఆదివారం సాయంత్రం కల్లా డీఆర్‌డీవో కార్యాలయానికి మెయిల్ చేయాలని ఆమె కోరారు.

# కమ్యూనిటీ హాల్‌లోని ఏసీలను వెంటనే ప్రారంభించాలి

రుద్రంపూర్, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త):



కార్మిక ప్రాంతమైన గౌతంపూర్‌లోని కమ్యూనిటీ హాల్‌లోని ఏసీలను వెంటనే ప్రారంభించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కావు కృష్ణ అన్నారు. సింగరేణిలో తాము గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు కారకులు చిన్న ఫంక్షన్ చేసుకుంటే చాలా ఇబ్బంది పడుతున్నారని, ఏసీ హాళ్లలో ఫంక్షన్ల కోసం కొత్తగూడెం వరకు వెళ్లాల్సి వస్తోందని జీఎంతో మాట్లాడి ఏసీలు ఏర్పాటు చేయించామన్నారు. కానీ పని పూర్తిఅయినా వాడుకలోకి తీసుకురాలేదని, వెంటనే జీఎం స్పందించి ఏసీలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగివు విజయకుమార్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# గుడివాడ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు: కొత్వాల

పాల్వంచ, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త):



కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు రామలక్ష్మణులు ఎంతో సేవ చేశారని, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన సంస్మరణ సభలో ఆయన పాల్గొని రామలక్ష్మణులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండె వీరహన్మంతరావు, కొండం వెంకన్న, చింతలపూడి రాజశేఖర్, గొల్లపల్లి దయానంద్, కాపర్తి వెంకటాచారి, వాసుమల్ల సుందర్‌రావు, పాబోలు నాగేశ్వరరావు, రామశేషం రాజు, గుడివాడ రాము, లోగాని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# జమలాపురంలో 3నుంచి 12వతేదీ వరకు శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో వచ్చేనెల 3వతేదీ నుంచి 12వతేదీ వరకు శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయని ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. వచ్చేనెల 3వతేదీన ఉదయం ఐదుగంటల నుంచి సర్వాంగాభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, ప్రత్యేక పూజలతో ఈ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఉదయం అమ్మ వారు చందన అలంకారంలో భక్తులకు దర్శనం



ఇవ్వనున్నారు. సాయంత్రం 4.30గంటలకు శుభమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామస్మరణల మధ్య తీర్థపు బిందె తెచ్చుట, యాగశాల ప్రవేశం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం 6.30గంటలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందిని పుణ్యదంపతులు జ్యోతి ప్రజ్వలన, విశేష పూజలు, నీరాజన మంత్రపుష్పములు వంటి పూజలు నిర్వహించనున్నారు. 4వతేదీ నుంచి 12వతేదీ వరకు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 12వతేదీ విజయదశమి సందర్భంగా సాయంత్రం ఐదుగంటలకు శమీపూజతో ఈ ఉత్సవాలు ముగుస్తాయని వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

# మహిళలపై పెరుగుతున్న దాడులు ఆపాలి





బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: బిజెపి పాలిత రాష్ట్రాల్లో దేశంలో మహిళలపై రోజురోజుకి దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా శక్తి తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామంలో ఐద్వా మండల మహాసభ లక్ష్మీపురం మాజీ ఎంపిటిసి జొన్నలగడ్డ అధ్యక్షతన ఆదివారం జరిగింది. తొలుత మహాసభ ప్రారంభ సూచికగా ఐద్వా పతాకాన్ని లక్ష్మీపురం మాజీ సర్పంచ్, సీనియర్ నాయకురాలు కొమ్ము కమలమ్మ ఎగుర వేశారు. అనంతరం జరిగిన మహాసభలో సరళ మాట్లాడుతూ మహిళలు దేశవ్యాప్తంగా నేడు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణిస్తున్నారని అన్నారు. సమాజం మహిళలను చులకన భావనగా చూస్తుందని, దీని వలన వ్యవస్థకే ప్రమాదకరమన్నారు. మహిళలు తమ హక్కుల కోసం, న్యాయం కోసం, పోరాటం చేయాలన్నారు. మహిళలు దాడులు, లైంగిక వేధింపులు జరిగిన సమయంలో పాలకులు స్పందిస్తున్నారని, తర్వాత మహిళల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక రాష్ట్రాల్లో చిన్నారులను సైతం లైంగిక వేధింపులకు గురి చేస్తూ హత్యలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళ శక్తి తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, జిల్లా అధ్యక్షురాలు బండిపద్మ అన్నారు. గుజరాత్‌లో నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హిందువులు, ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించి అతి దారుణంగా ముస్లిం మహిళలను హత్య చేశారన్నారు. అటువంటి వ్యక్తి నేడు దేశ ప్రధాని కావడం దురదృష్టకరమన్నారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిని చట్టపరంగా కఠిన శిక్షలు విధించకపోవడం వలన కొన్ని ప్రాంతాల్లో తరుచూ వేధింపులు, అత్యాచారాలు, హత్యలు పెరిగి పోతున్నాయన్నారు. కేరళ ప్రభుత్వం మహిళా రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టాలు అమలు చేస్తుందన్నారు. మహిళల హక్కుల కోసం సుదీర్ఘ కాలం నుంచి ఐద్వా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తుందన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా జొన్నలగడ్డ సునీత, అధ్యక్షురాలిగా మోటమర్రి మాజీ సర్పంచ్ కేతినేని ఇందులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలుగా ముష్టికుంట గ్రామానికి చెందిన పిల్లలమర్రి రూప్నీ రాణి, సహాయ కార్యదర్శిగా బోనకల్‌కు చెందిన తెల్లాకుల రజినితో పాటు 19 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు పయ్యావుల ప్రభావతి, ముదిగొండ మండల కార్యదర్శి కోలేటి అరుణ, నాయకురాలు కర్లకుంట దేవమణి, బంధం వెంకట రాజ్యం, నోముల వెంకట నరసమ్మ, మాదినేని లక్ష్మి, వివిధ గ్రామాల నుంచి మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

# రాయపట్నం యువకుడు హైదరాబాదులో అనుమానాస్పద స్థితిలో మృతి

## కాలువలో పడి మృతి చెందాడని సమాచారం

## - మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్న భార్య, కుటుంబసభ్యులు

మధిర సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన కంపసాటి కొండ (32) అనుమానాస్పద స్థితిలో హైదరాబాదులోని కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ ఏరియాలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు గ్రామంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇతనికి భార్య ఆశ ఇరువురు కుమారులు ఉన్నారు. గత గురువారం సాయంత్రం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు మృతుని ద్విచక్ర వాహనంపై తీసుకొని వెళ్లినట్లు గ్రామంలోని పలువురు ద్వారా కుటుంబ సభ్యులకు అతని మృతి వార్త తెలిసిన అనంతరం తెలిసింది. కాగా మృతుని ఒక చోరీ కేసులో జామీను ఇచ్చేందుకుగాను హైదరాబాదుకు తీసుకువెళ్లినట్లు తెలుస్తుండగా ఇతను కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలో ఉన్న కాలువలో పడి మృతి చెందాడని ఇతన్ని తీసుకువెళ్లిన శివదాసు, అప్పుతరావు ద్వారా శనివారం ఉదయం గ్రామంలోని మృతుని ఇంటి దగ్గరలోని ఓ వ్యక్తికి సమాచారం అందింది. అతను మృతుని సోదరునికి, భార్య కుటుంబ సభ్యులకు విషయాన్ని వెల్లడించాడు. మృతుని కుటుంబ సభ్యులు అప్పుతరావుకి ఫోన్ చేస అడిగితే ముందుగా ఏమీ చెప్పలేదని ఒక గంట తరువాత చనిపోయినట్లు తెలిపాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. అనుమానంతో పాటు ఆందోళనకు గురైన భార్య ఆశ కుటుంబ సభ్యులు మధిర పోలీసులను సంప్రదించి అక్కడినుండి హైదరాబాదుకు తరలి వెళ్లారు.

ఇదిలా ఉండగా మృతుడు హౌసింగ్ బోర్డ్ కాలనీ సమీపంలోని ఒక కాలువలో బహిర్భూమికి వెళ్లి మద్యం మత్తులో పడి చనిపోయిఉంటాడన్న అనుమానంతో అక్కడి (కూకట్‌పల్లి) పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కాలువ నుండి వెలికి తీసి పంచనామా నిర్వహించినట్లు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం, కాగా కుటుంబ సభ్యులందరికీ సమాచారం ఇవ్వకుండా మృతున్ని ఎందుకు తీసుకువెళ్లారు ఎవరు తీసుకు వెళ్లారు, ఇతను ఏ స్థితిలో మృతి చెందాడు అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. హైదరాబాదులోని



గాంధీ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని మృతుని స్వగ్రామం రాయపట్నానికి తీసుకు వస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య రాయపట్నం గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారని గ్రామస్తులు తెలిపారు.

ఇది ఇలా ఉండగా ఆదివారం రాత్రి మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు ఇతన్ని హైదరాబాదుకు తీసుకువెళ్లిన అప్పుతరావు ఇంటి ఎదుట ఉంచి నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న మధిర సిఐడి మధు ఎస్ఐ సంధ్య అక్కడికి చేరుకొని పరిస్థితిని చక్కదిద్దే చర్యలు చేపట్టారు.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# పిల్లలకు రక్షణగా బావిపై మూత ఏర్పాటు



బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల వద్ద పల్లె ప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాడుబడ్డ బావిపై రక్షణగా మూత ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు కూతురు పల్లా చైతన్య పుట్టిన రోజు (సెప్టెంబర్ 17) కానుకగా ఈ మూతను ఏర్పాటు చేశారు. పల్లా చైతన్య, కొండేటి తేజస్విలు సంయుక్తంగా ఆర్థిక సాయం చేశారు. టెక్నీషియన్ మండేపూడి గోర్కి మూత తయారీకి వేతనం తీసుకోకుండా శ్రమదానం చేశారు. పిల్లలకు ప్రమాదకరంగా తయారైన బావిపై రక్షణగా మూతను ఏర్పాటు చేసిన పల్లె ప్రపంచం ఫౌండేషన్‌ను, ఆర్థిక సాయం అందించిన పల్లా చైతన్య, కొండేటి తేజస్వి, శ్రమదానం చేసిన మండేపూడి గోర్కిలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు, బాధ్యులు కొండేటి అప్పారావు, మార్కపూడి బ్రహ్మం, కాంగ్రెస్ నాయకులు దుద్దు విజయ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు కావూరి నర్సింహారావు, తెలుగు దేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు చలమల హరికిషన్ రావు, కిలారు సురేష్, బోయినపల్లి పున్నయ్య, రచ్చ శివ, దారెల్లి అంజనేయులు, గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు దారెల్లి మురళీ కృష్ణ, సెయింట్ మేరీస్ స్కూల్ ఉపాధ్యాయులు కోటపర్తి సుధాకర్, కర్లపాటి బాలకృష్ణ, పెనరపల్లి ఆశీర్వాదంలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పక్కదారి పట్టించేందుకే ప్రత్యేక అంశాల సృష్టి



బోనకల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను దృష్టి మళ్లించేందుకే ప్రత్యేక అంశాలను సృష్టిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు విమర్శించారు. మోటమర్రి గ్రామంలో ఆదివారం బోజడ్ల పుల్లారావు అధ్యక్షతన మహాసభ ప్రారంభ సూచికగా చిట్టిమోదు, అంగిరపు వెంకయ్య సిపిఎం పతాకాన్ని ఎగురవేశారు. కార్యదర్శి సీతారాం ఏచూరి, మరికొంతమంది అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

అనంతరం చింతలచెర్వు కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికల నినాదంతో దేశ ప్రజలను గందర గోళానికి గురి చేస్తుందని విమర్శించారు. తెలంగాణాలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల దృష్టి మళ్లిస్తుందని విమర్శించారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా నాటకాలు ప్రారంభించిందని విమర్శించారు. పాలకులు తమపై వ్యతిరేకత వచ్చిన ప్రతి సందర్భంలో ప్రజల దృష్టి మళ్లించడానికి ఇటువంటి ఎత్తుగడలు అవలంబిస్తాయని అన్నారు. కార్యదర్శిగా పిక్కెల సీతారాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు కందికొండ శ్రీనివాసరావు, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, నాయకులు బూర్గుల అప్పాచారి, మాజీ ఎంపిపి చిట్టిమోదు నాగేశ్వరరావు, కేతినేని నాగేశ్వరరావు, చిట్టిమోదు వెంకటేశ్వర్లు, పిక్కెల సీతారాములు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి రూ.1.50కోట్ల నిధులు

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :*



పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ.1.50కోట్లు నిధులు మంజూరుచేసినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. మణుగూరు ఏడూళ్లబయ్యారం పోలీస్‌స్టేషన్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడంతో రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నిధులు మంజూరుచేయాలని కోరడంతో రూ.1.50కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రిని కలిసి రెండు పోలీస్‌స్టేషన్ల నిర్మాణానికి అవసరమైన నిధులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంజూరు చేయించడంపట్ల మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల నాయకులు హర్షం వ్యక్తంచేసి సీఎం రేవంత్‌రెడ్డికి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన ఎంఈవోలకు సన్మానం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



నూతనంగా ఎంఈవోలుగా పదోన్నతులు పొందిన ప్రధానోపాధ్యాయులు కొమరం నాగయ్య, గుండి స్వర్ణజ్యోతిలను భద్రాచలం ఆదివాసీ సమితి (బీఏఎస్), ఆదివాసీ మహిళా శక్తి (ఏఎంసీఎస్) నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. నూతన ఎంఈవోలుగా పదోన్నతి పొంది విద్యార్ధులకు మెరుగైన విద్య కల్పించడంలో, పాఠశాలల అభివృద్ధికి మరింతగా దోహదపడాలని అబిలాభించారు. కార్యక్రమంలో బీఏఎస్ అధ్యక్ష, కార్యదర్శులు పూనెం కృష్ణదొర, పాయం రవివర్మ, ముఖ్య సలహాదారు పూనెం వీరభద్రం, మహిళా చైతన్య శక్తి అధ్యక్షురాలు, ఇర్పా అనసూర్య, ప్రధాన కార్యదర్శి అప్కా అరుణకుమారి, సభ్యులు ఇరపా శ్రీను, కోర్సా పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## సనాతన ధర్మం క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం

*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలం సారపాకలోని ఇరవెండి రోడ్డులో ఉన్నటువంటి శ్రీగాయత్రి జ్యోతిష్య కేంద్రం ఆధ్వర్యంలో సనాధన ధర్మం, పురాణాలకు సంబంధించి రోజుకో ప్రశ్న చొప్పున 50 రోజులకు 50 ప్రశ్నలు ఒక సోషల్ మీడియాలో క్విజ్ పోటీను నిర్వహించారు. మొత్తం 150 మంది పాల్గొనగా మొదటి బహుమతిని రేపాక అనూష, రెండవ బహుమతి ముత్తవరపు రాజశేఖర్‌లను గెలుచుకున్నారు. ఇరువురికి ఆదివారం శ్రీగాయత్రి జ్యోతిష్య కేంద్రం కార్యాలయంలో వ్యవస్థాపకుడు దేవులపల్లి సాయికిరణ్‌శర్మ బహుమతులు, శ్రీగాయత్రి మాత ఫోటో, ప్రశంసాపత్రంలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రజలలో రావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ముందు ముందు ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపడతామని, మళ్ళీ రెండవ టర్మ్ మొదలవుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో పరశురాం పరివార్ హిందూ సంస్థ సభ్యులు కళ్యాణ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# జనావాసాల మధ్యనే దీపావళి బాంబుల గోడౌన్‌లు

**-సీఐ సంజీవరావు చొరవతో వెలుగులోకి వచ్చిన ఒక ఘటన**

**-దృష్టి సారిస్తే మరిన్ని గోడౌన్‌ల గుట్టు రట్టు అయ్యే అవకాశం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



దీపావళి పండుగ సమయం దగ్గరకు రావడంతో అనేక మంది దీపావళి బాంబు విక్రయాల నిర్వహకులు ఇప్పటి నుంచే సరుకులను అధిక మొత్తంలో తీసుకువచ్చే పండుగ సమయంలోపు అందుబాటులోకి తీసుకుని నిల్వలు చేసేందుకు షాపుల నిర్వహకులు తీసువచ్చిన సరుకును భద్రపరుచుకునేందుకు సంబంధిత అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంది. అది కూడా జనావాసాల్లో కాకుండా ఊరికి చివరను నిల్వ ఉంచుకోవాల్సి ఉంటుంది. కానీ కొందరు విక్రయదారులు ఇవేమి తమకు పట్టవన్నట్లు తమ స్వార్ధం కోసం జనావాసాల్లోనే అధిక మొత్తంలో మందుగుండు సామాగ్రిని నిల్వ ఉంచి ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంటారు. గతంలో ఇలా నిల్వ ఉంచడం కారణంగా ఉదాహరణకు పట్టణంలోని పాతమార్కెట్ వద్ద అగ్నిప్రమాదం జరగగా, సారపాకలో భారీగా అగ్నిప్రమాదం సంబవించి ఒక కుటుంబమే సజీవదహనమైంది. ఈ ఘటనలు అంతా కళ్ళుముందే మెదులుతున్న షాపుల నిర్వహకులు ఏ మాత్రం పట్టించుకోవడం జనావాసాల్లోనే భారీగా నిల్వలు ఉంచుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇండస్ట్రీరియల్ ఏరియాలో సీ.ఐ సంజీవరావు సోదాలు నిర్వహించి భారీగా దీపావళి బాంబులను, బాణాసంచాలను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. సీఐ తీసుకున్న ప్రత్యేక చొరవ పట్ల పట్టణ వాసులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరుణంలో రెవెన్యూ, పోలీసు శాఖలు ప్రత్యేక బృందంగా ఏర్పడి ఎటువంటి అనుమతులు లేకుండా జనావాసాల్లోనే నిల్వ ఉంచిన దీపావళి బాంబు సామాగ్రి నిల్వలపై దృష్టి సారిస్తే మరిన్ని గోడౌన్‌ల గుట్టు రట్టు అవుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం తమ స్వలాభం కోసం ఆలోచిస్తూ ప్రజల ప్రాణాలను అపాయంలో పెడుతున్న కొందరు దీపావళి బాంబు షాపుల నిర్వహకులపై ఉక్కుపాదం మోపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## రాష్ట్ర స్థాయి అక్షర ప్రతిభా పురస్కారం అందుకున్న బీ.బాలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం సూర్యాపేటలో శ్రీలక్ష్మీ ఫంక్షన్‌హాల్లో రంగరంగ వైభవంగా జరిగింది. 2024 సంవత్సరానికి రాష్ట్ర అక్షఱ ప్రతిభా పురస్కారం బీ.బాలు హింది పండిట్ జెడ్పీఎస్ఎస్ మోరంపల్లి బంజర అందుకున్నారు. కరోనా సమయంలో విద్యార్థులకు ఆన్‌లైన్ క్లాసులు తీసుకోవడం, నిరుపేదలకు సహాయం చేయడం, విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంలను గుర్తించి అక్షర ఫౌండేషన్ సన్మానం చేయడం జరిగిందని అన్నార. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ కోదండరాం, అక్షర ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యాస రాంకుమార్‌రెడ్డి, అక్షఱ ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్ప నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఉపేంద్రచారి, బత్తుల ఉపేందర్, తిరుపతిరెడ్డి, రుద్రంగి, కాళిదాసు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# అధికారం ముసుగులో దౌర్జన్యం

**పేద రైతు పై అధికార పార్టీ నేత ఆగడాలు**

**అధికార పార్టీ నేత దగ్గరుండి నా భూమి దున్నించారు**

**6ఎకరాల దేవుడు భూమిపై కన్ను**

**కౌలు డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించాను**

**నా భూమిని, నన్ను కాపాడాలంటూ రైతు బిక్షం ఆవేదన**

*చింతకాని, సెప్టెంబర్ 29,, ప్రభాతవార్త :*

అధికారం మనదే ఉంది కదా ఎం చక్కగా భూమిని కబ్జా చెయ్యొచ్చు అనుకున్నాడేమో అధికార పార్టీ ప్రబుద్దుడు...ఏకంగా దేవాదాయ శాఖకు చెందిన భూమి పైనే కన్నేశాడెమో తెలియదు గాని ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటున్న రైతుపై దౌర్జన్యానికి ఒడిగట్టాడు. బాధిత రైతు తెలిపిన వివరాలు మేరకు చింతకాని మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ స్వావమి దేవాలయం సంబంధించిన సుమారు 224ఎకరాల భూమి ఉంది. ఈ దేవాలయం భూములను రేపల్లెవాడ, చింతకాని, పాతర్లపాడు గ్రామాలకు చెందిన రైతులు ప్రతి సంవత్సరం వేలం పాట వేసి కౌలుకు తీసుకొని అట్టి లీజు డబ్బులను దేవాలయ శాఖాధికా రులు చెల్లించి ఆ భూమిని సేద్యం చేసుకు ంటారు. ఇదే క్రమంలో చింతకాని గ్రామానికి చెందిన తూము బిక్షం అనే రైతు కూడా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాల యానికి సంబంధించిన 6ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. ఇదే క్రమంలో 2024-25వ సంవత్సరం కూడా దేవాదాయ శాఖాధికారులకు 6ఎకరాలకు సంబంధించి కౌలు డబ్బులు రూ. లక్షా 53వేలకు గాను వాటిలో అడ్వాన్స్‌గా కొంత మేర డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించడం జరిగిందని రైతు బిక్షం తెలిపారు. అలా కట్టిన తర్వాత తాను ఆ భూమిని సేద్యం చేసుకుంటుంటే పాతర్లపాడు గ్రామానికి చెందిన కంచుమర్తి సీతయ్య అనే వ్యక్తి ఈ భూమి నాదంటూ తన ట్రాక్టర్‌ను తీసుకొని వచ్చి దౌర్జన్యంగా తన సాగులో ఉన్న 6ఎకరాల భూమిని దున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేను పంట వేసుకున్నా గాని అది ఆలోచించకుండా నా పంటను సైతం నాశనం చేశాడని, సదర రైతు తూము బిక్షం బోరున విలపిస్తున్నారు. పాతర్లపాడు అధికార పార్టీకి చెందిన ఓ అగ్రనేత దగ్గరుండి సీతయ్యను తీసుకొని వచ్చి తన భూమిని దున్నుకుంటూ నీకేమి కాదులే... నేను చూసుకుంటానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. ఇట్టి సమస్యను దేవాదాయ శాఖాధికారులకు, రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా గాని మేము చేసేది ఏమీ లేదంటూ అధికార పార్టీ నేతలు మమ్మల్ని బెదిరిస్తున్నారంటూ అధికారులు కూడా చేతులెత్తిసి మేము చేసేది ఏమి లేదంటున్న దుస్థితి నెలకొందని రైతు మనస్థాపానికి గురవుతున్న దౌర్భాగ్యం నెలకొంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తనని తన కుటుంబాన్ని ఆదుకొని తన కౌలు భూమిని తనకు ఇప్పించాలని రైతు మొరపెట్టుకుంటున్నాడు.



**- ముమ్మాటికి సీతయ్యదే తప్పు...**
**చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రామకోటేశ్వరరావు**

అధికార ముసుగులో తూము బిక్షం భూమిని దౌర్జన్యంగా కంచుమర్తి సీతయ్య దున్నినాడనే విషయంపై శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రామకోటేశ్వరరావును వార్తా వివరణ కోరగా ముమ్మాటికి కంచుమర్తి సీతయ్యదే తప్పు అని మా దగ్గర నుంచి తూము బిక్షం 6ఎకరాలు కౌలుకు తీసుకున్న మాట వాస్తవమేనని అందులో కొంతమేర లీజు డబ్బులు కూడా చెల్లించాడని ఆయన తెలిపారు.



# వైభవంగా పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

**సమ్మెట ఉమాదేవికి భోగోజు సముద్రమ్మ పురుషోత్తం**

**స్మారక పురస్కారం ప్రధానోత్సవం**

**కథల,కవితల పోటీల విజేతలకు బహుమతులు అందజేత**



ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: ప్రముఖ సాహితీ సంస్థ పురిమళ్ల ఫౌండేషన్ 6వ వార్షికోత్స వం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్లో ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతి ఏటా ఉమ్మడి ఖమ్మంలోని లబ్ది ప్రతిష్టులైన కవులకు,రచయితలకు అందిస్తున్న భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ప్రముఖ రచయిత సమ్మెట ఉమాదేవికి వార్షికోత్సవ సభలో అందజేశారు. అనంతరం జాతీయ స్థాయిలో నిర్వహించిన పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పురిమళ్ల పద్మక స్మారక కవితల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు అందజేసి సన్మానించారు. తొలుత పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పురిమళ్ల సునంద అధ్యక్షతన జరిగిన సభలో కథల, కవితల సంకలనాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రముఖ రచయిత శ్రీకంత స్ఫూర్తి మాట్లాడుతూ ప్రతి ఏటా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులతో పాటు వారి కథలు, కవితలన్నింటిని పుస్తకంగా మలిచి కానుకగా అందజేయడ అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కవిత, కథల పోటీల విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సాహితీ మాసపత్రిక ప్రస్థానం ఎడిటర్ సత్యాజీ మాట్లాడుతూ పురిమళ్ల సునంద తన తాత పురిమళ్ల శ్రీరాములు, చెల్లెలు పురిమళ్ల పద్మజ పేరుతో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం అభినందనీయమన్నారు. ఖమ్మం సాహిత్యానికి పెద్ద గుమ్మపుని ఇక్కడి సాహితి సంస్థలు ఎనలేని సాహితీ సేవ చేస్తున్నాయని, అందులో పురిమళ్ల ఫౌండేషన్ ముందుందని కొనియాడారు. ప్రతి ఏటా ఇచ్చే భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక పురస్కారం ఈ ఏడాది సమ్మెట ఉమాదేవికి ఇవ్వడం సరైన నిర్ణయమన్నారు. ఈ మేరకు విజేతలను పురస్కార గ్రహీతలను అభినందించారు. పురిమళ్ల ఫౌండేషన్ వెలువరించిన పుస్తకాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు నామ పురుషోత్తం సమీక్షించారు. అనంతరం కవులను సన్మానించారు. ఈ సందర్భంగా విజేతలైన కవులంతా తమ స్పందనను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రావమళ్ల ఉపేందర్, నంది అవార్డు గ్రహీత దేవేంద్ర, ప్రముఖ కవులు కపిల రాంకుమార్, పొత్తూరి సీతారామరావు, ఇబ్రహీం నిర్గుణ్, రమణ, కొండ్రు, బ్రహ్మం, కొమ్మవరపు కృష్ణయ్య, కన్నెగంటి వెంకటయ్య, ఫణిమాధవి, తాళ్లూరి రాధ, మద్దినేని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**

## అంగరంగ వైభవంగా అంబటి ఈశ్వర్ జన్మదినోత్సవం

**తిరుమలగిరిలో భారీ అన్నదానం**

**ఆపదలోఉన్న వారికి భరోసా**

**స్వచ్ఛంద సేవలో కథం తొక్కుతున్న ఈశ్వరసైన్యం**

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



ఆపదలో ఉన్నవారికి ఆ కుటుంబం కదం తొక్కుతూ ఈశ్వర సైన్యం అప్పన్న హస్తం కింద ఎవరికి ఏమి కావాలన్నా క్షణాల్లో ముందుకు సాగుతూ ఆదుకుంటున్న వారే అంబటి ఈశ్వర్, యువజన జిల్లా కాంగ్రెస్ నాయకుడుగా గత కొంతకాలంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అందరికన్నా ముందుంటూ వేరే ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఈశ్వర్ జన్మదినోత్సవ సందర్భంగా ఆదివారం పెద్ద ఎత్తున భారీ అన్నదానం నిర్వహించారు. తిరుమలగిరిలో వృద్ధులు చిన్నారులకు సైతం అన్నదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ప్రతి సంవత్సరం పేదలకు అనాధలకు అన్నదానంతో పాటు వారికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఏడాది మొత్తం సమకూరుస్తున్నారు. గ్రామంలో ఎవరికి ఏ అవసరం ఉన్నా ఎలాంటి ఆపద వచ్చిన అక్కున చేర్చుకుంటున్న ఈశ్వర్ జన్మదిన వేడుకలు రంగరంగ వైభవంగా తన స్నేహితులు అభిమానులు, కార్యకర్తలు సమక్షంలో కేక్‌కట్ చేసి పాలు పంచుకున్నారు. ఈశ్వర్ తన సైన్యం మేమున్నామని భరోసా ఇస్తూ మండల గ్రామ యువకులతో మమేకమై ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. ప్రతి ఒక్కరి తల్లో నాలుక మాదిరిగా అందరిని కలుపుగోలుగా ముందుకు సాగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ మాట ఇస్తే మడమ తిప్పకుండా నిరూపించుకుంటున్నా అంబటి ఈశ్వర్ జన్మదిన వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొని దీవించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్‌గా ఎన్నికైన బైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు నవీన్, కాంగ్రెస్ గ్రామ నాయకులు సప్పిడి ప్రభాకర్, అంబటి బ్రదర్స్, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపికలు

ఖమ్మం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జరగబోయే 28వ జాతీయ యువజనోత్స వాలు సందర్భంగా ఖమ్మం జిల్లా స్థాయి యువ కళాకారులు ఎంపికలు సైన్సు మేళా తేది.30.9.2024న భక్త రామదాసు కళాక్షేత్రం నందు ఉదయం 9గంటల నుండి నిర్వహించబడును. ఈ పోటీల్లో పాల్గొనదలచిన అభ్యర్థులు వయస్సు 15 సంవత్సరముల నుండి 29 సంవత్సరములలోపు ఉండవలెను. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన కళాకారులు జనవరి 12 నుండి 16వ తేది వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారు. జిల్లా స్థాయిలో సామూహిక, వ్యక్తిగత ప్రదర్శనలు కరపత్రంలో చూపించిన విధంగా నిర్వహించబడును. అర్హత, ఆసక్తి కలిగిన యువతీ యువకులు తేది.28.09.2024లోపు వారి పేరు, వయస్సు,పుట్టినతేది, ఆధార్,అడ్రస్, ఫోన్‌నెంబర్, ప్రదర్శన పేరు మొదలగు వివరములతో ఈ మెయిల్ అడ్రస్‌కు డివైఎస్‌ఒఖమ్మం.జీమెయిల్.కామ్ గాని లేదా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం, సర్దార్ పటేల్ స్టేడియం, ఖమ్మంనకు స్వయంగా వచ్చి గాని నమోదు చేపించుకోనగలరు. మిగిలిన వివరముల కొరకు 98948207271నందు సంప్రదించగలరని జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి తెలిపారు.

# అధికారం ముసుగులో దౌర్జన్యం...

**పేద రైతు పై అధికార పార్టీ నేత ఆగడాలు...**


**అధికార పార్టీ నేత దగ్గరుండి నా భూమి దున్నించారు...**

**ప్రతి ఏటా ఈ భూమికి కౌలు చెల్లిస్తున్నా....**

**6ఎకరాలు దేవుడు భూమిపై కన్ను....**

**కౌలు డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించాను...**

చింతకాని, సెప్టెంబర్ 29,, ప్రభాతవార్త :


శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానం
చింతకాని (గ్రా॥ & మం॥) ఖమ్మం జిల్లా
2522
రశీదు
నం.

| | |
|---|---|
| సం॥ మొత్తం కౌలు | రూ. 1,53,000/- |
| గత బకాయి కౌలు | రూ. — |
| ప్రస్తుత సం॥ కౌలు | రూ. 1,53,000/- |
| చెల్లించినది | రూ. 10,000/- |
| బ్యాలెన్స్ | రూ. 1,43,000/- |

రూ. 10,000/-

అధికారం మనదే ఉంది కదా ఎం చక్కగా భూమిని కబ్జా చెయ్యొచ్చు అనుకున్నాడేమో అధికార పార్టీ ప్రబుద్ధుడు... ఏకంగా 6ఎకరాలు దేవాదాయ శాఖ భూమి పైనే కన్నేశాడెమో తెలియదు గాని రెక్కాడితే గాని డొక్కనిండే పేద రైతు బతుకులు పై అధికార కాంగ్రెస్ నేతల అరాచకాలు రోజు రోజుకు హదునద మీరి నేను సేద్యం చేస్తున్న 6ఎకరాల భూమినిని దున్ని ఇక్కడ నీకేం భూమి లేదంటూ ఈ భూమి నాదంటూ నా భూమిని ఆక్రమించుకొని పై దాడికి ప్రయత్నం చేస్తున్నారని ఇదేమి దౌర్జన్యం నన్ను ఆదుకోండని నిరుపేద రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నా పరిస్థితి మండల కేంద్రమైన చింతకానిలో చోటుచేసుకుంది. వివరాలు మేరకు చింతకాని మండల కేంద్రంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం సంబంధించిన సుమారు 224ఎకరాల భూమి ఉంది. ఈ దేవాలయం భూములను రేపల్లెవాడ, చింతకాని, పాతర్లపాడు గ్రామాలకు చెందిన రైతులు ప్రతి సంవత్సరం వేలం పాట వేసి కౌలుకు తీసుకొని అట్టి లీజు డబ్బులను దేవాలయ శాఖాధికారులు చెల్లించి ఆ భూమిని సేద్యం చేసుకుంటారు. ఇదే క్రమంలో చింతకాని గ్రామానికి చెందిన తూము బిక్షం అనే రైతు కూడా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంనకు సంబంధించిన 6ఎకరాల భూమిని కౌలుకు తీసుకున్నాడు. ఈ భూమికి దేవాదాయ శాఖాధికారులకు ప్రతీ సంవత్సరం లీజు డబ్బులు కట్టుతున్నారు. ఇదే క్రమంలో ఈ 2024-25వ సంవత్సరం కూడా దేవాదాయ శాఖాధికారులకు 6ఎకరాలకు సంబంధించి కౌలు డబ్బులు రూ. లక్షా 53వేలకు గాను లీజు మాట్లాడి వాటిలో అడ్వాన్స్‌గా కొంత మేర డబ్బులు దేవాదాయ శాఖాధికారులకు చెల్లించటం జరిగిందని రైతు బిక్షం తెలిపారు. అలా కట్టిన తర్వాత నేను నా భూమిని సేద్యం చేసుకుంటుంటే పాతర్లపాడు గ్రామానికి చెందిన కంచమర్తి సీతయ్య అనే వ్యక్తి ఈ భూమి నాదంటూ తన ట్రాక్టర్‌ను తీసుకొని వచ్చి దౌర్జన్యంగా నా 6ఎకరాల భూమిని దున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేను పంట వేసుకున్నా గాని అది ఆలోచించకుండా నా పంటను సైతం నాశనం చేశాడని, సదర రైతు తూము బిక్షం బోరున విలపిస్తున్నారు. పాతర్లపాడు అధికార పార్టీకి చెందిన ఓ అగ్రనేత దగ్గరుండి సీతయ్యను తీసుకొని వచ్చి నా భూమి నీ దున్నుకుంటూ నీకేమి కాదులే... నేను చూసుకుంటానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. ఇట్టి సమస్యను దేవాదాయ శాఖాధికారులకు, రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా గాని మేము చేసేది ఏమీ లేదంటూ అధికార పార్టీ నేతలు మమ్మల్ని బెదిరిస్తున్నారంటూ అధికారులు కూడా చేతులెత్తేసి మేము చేసేది ఏమి లేదంటున్న దుస్థితి నెలకొందని రైతు మనస్థాపానికి గురవుతున్న దౌర్భాగ్యం నెలకొంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నా నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని నా భూమిని నాకు ఇప్పించాలని ఆ రైతు మొరపెట్టుకుంటున్నాడు.

– ముమ్మాటికి సీతయ్యదే తప్పు... చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రామకోటేశ్వరరావు



అధికార ముసుగులో తూము బిక్షం భూమిని దౌర్జన్యంగా కంచమరినత సీతయ్య దున్నినాడనే విషయంపై శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రావ ఎకోటేశ్వరరావును వార్తా వివరణ కోరగా ముమ్మాటికి కంచమర్తి సీతయ్యదే తప్పు అని మా దగ్గర నుంచి తూము బిక్షం 6ఎకరాలు కౌలుకు తీసుకున్న మాట వాస్తవమేనని అందులో కొంతమేర లీజు డబ్బులు కూడా చెల్లించాడని ఆయన తెలిపారు.

# గంజాయి పట్టివేత

– ఆరుగురు వ్యక్తులు అరెస్ట్

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :** మణుగూరు మండలం పీవీకాలనీక్రాస్‌రోడ్డులోని రథంగుట్ట అర్బన్‌పార్కు హనుమాన్‌టెంపుల్ వద్ద గంజాయి తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్‌చేసి వారి వద్ద నుంచి 16.43కేజీల గంజాయిని, మూడు ద్విక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఏఈఎస్ కె.తిరుపతి తెలిపారు. ఆయన ఆదివారం మణుగూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. డైరెక్టర్‌ఆఫ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ హైదరాబాద్ వీబీ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు గంజాయి కట్టడి స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా ఆదివారం మణుగూరు రథంగుట్ట అర్బన్‌పార్కు వద్ద ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ఆధ్వర్యంలో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఒరిస్సాలోని మల్కాజిగిరి నుంచి ఆరుగురు వ్యక్తులు మూడు బైక్‌లపై వస్తుండడంతో అనుమానంతో తనిఖీలు చేయగా వారి వద్ద 16.43కేజీల గంజాయి పట్టుబడిందన్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న జగిత్యాలకు



చెందిన కమల అరవింద్, మారంపల్లి లక్ష్మణ్, సూర్యపేటకు చెందిన బొమ్మకంటి గోపి, పర్సబోయిన రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లికి చెందిన భూక్యా సాయికుమార్, గూగులోత్ నవీన్‌కుమార్‌లపై కేసు నమోదుచేసి కోర్టుకు తరలించినట్లుఆయన తెలిపారు. ఈ సమావేశంలో మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సీహెచ్ శ్రీనివాస్, సిబ్బంది కరీం, బాలు, సుధీర్, వెంకట్, విజయ్, హనుమంతరావు పాల్గొన్నట్లు తెలిపారు.




## టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :*



టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఆదివారం హైదరాబాద్ లో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు గాండ్ల సురేష్, వీరంకి వెంకట్రావుగౌడ్, యాకూబ్‌అలీ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న ఉపాధి అవకాశాలు

– సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బ్రహ్మాచారి



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :** దేశంలో, రాష్ట్రంలో రోజురోజుకు ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని తద్వారా ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి అన్నారు. ఆయన ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన హమాలీ శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. దేశంలోని అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీలు ఉన్నాయని అన్నింటిని పూర్తిచేయాలని అన్నారు. తిరుపతి లడ్డూను కూడా రాజకీయంచేసి బీజేపీ లబ్ధిపొందాలని చూస్తుందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. హైడ్రా పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తుందన్నారు. ఈ సమావేశంలో కొడిశాల రాములు, నెల్లూరు నాగేశ్వరరావు, శ్రీను, సాంబశివరావు, లెనిన్‌బాబు, నర్సింహారావు, సుధాకర్, రమేష్, సాంబయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కరకగూడెంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

*కరకగూడెం,ప్రభాతవార్త:*



పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటన సోమవారం కరకగూడెం మండలంలో ఉన్నట్లు ఇంచార్జ ఎంపీడీఓ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఉదయం 10 గంటలకు చొప్పాల జీపీ శ్రీరంగాపురం, తాటిగూడెం జీపీ గాంధీనగర్‌లో నూతన సీసీ రోడ్లు శంకుస్థాపనలు. కరకగూడెం జీపీలో సీసీ రోడ్ ప్రారంభోత్సవం. వట్టంవారిగుంపులో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయం,సీసీ రోడ్డు ప్రారంబోత్సవం, చిరుమ్మ పంచాయతీ కార్యాలయం,సీసీ రోడ్డు ప్రారంబోత్సవం,అనంతరం అధికారులుతో రివ్యూ కార్యక్రమం ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు..

## నిఘా నీడలో ఏటూర్‌నాగారం

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** నేరాలు నియంత్రించ డంలో, నింధితులను గుర్తించ ̎డంలో సీసి కమెరాలు 100 మంది పోలీసులతో సమానమని, ఇవి ఎంతగానో ఉపయోగ ̎పడతాయని ఎస్ఐ తాజుద్దీన్ ఆదివారం అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల ప్రకారం మండలంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. నిరంతరం పర్యవేక్షణ చేపట్టనున్నామని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజారక్షణే ధ్యేయంగా ప్రజలతో మమేకమవుతూ ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరిస్తూ నేరాలను నియంత్రించడం కోసం పోలీస్‌శాఖ పని చేస్తుందన్నారు. గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరించి నట్లయితే 100 కు డయల్ చేయాలని తెలిపారు. యువత క్షణికావేశాలకు లోనై డ్రగ్స్, మత్తు పదార్థాలకు అలవాటై తమ బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్

**ములుగు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో బండి నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటియుసి ములుగు జిల్లా సమితి సమావేశం లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ కేంద్రంలో పనిచేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తూ, అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మికులకు అనుకూలమైన 44 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4, కోడ్స్ గా చట్టాలను కుదించడం జరిగినది అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని యధావిధిగా 44 చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు రూ. 26 వేలుగా చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులకు జీవితాంతం పెన్షన్ ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ఎందుకు ఇవ్వవద్దని ఆయన ప్రశ్నించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికులు, మార్కెట్ హమాలీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఒక్కరికీ ఈఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. ప్రతీ రంగంలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరు సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, జక్కుల ఐలయ్య, మాతంగి శ్యాంసుందర్, పడి కొమురయ్య, కొక్కుల రాజేందర్, సామల రమ, జనగాం శోభ, తోట సంతప్, గుర్రం రమేష్, శ్రీనివాస్, కొక్కుల గోపి పాల్గొన్నారు.

## అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

**మర్రిగూడ,29సెప్టెంబర్,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం మర్రిగూడ మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో సిపిఎం 9వ శాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రారంభ సూచికగా సిపిఎం నాయకులు నీలకంఠం యాదయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు.ఇందుర్తి గ్రామంలో కొంతమందికి రుణమాఫీ అందలేదని వెంటనే అందరికీ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాంఢన చేశారు. గ్రామంలో డ్రైనేజి ,రోడ్లు ,తదితర మౌలిక వసతులపై సభలో తీర్మానం చేశారని, ప్రజా సమస్యలు పరిష్కరించేవిదంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఈ మహాసహభలో తీర్మానం చేశారని తెలపారు.కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం చేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఢిల్లీలో అనేకమార్లు దీక్షలు నిర్వహించినా ప్రభుత్వం ముందుకు రావడం లేదన్నారు. డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్‌ను ఆమోదించాలని, పర్యా వరణ, అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని,ప్రాజెక్టులకు అవ సరమయ్యే నిధులు ప్రభుత్వం కేటాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్,మండల కమిటి సభ్యులు మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు,ఏర్పుల దుర్గయ్య,నాయకులు గిరి, వెంకటయ్య, గడగోటి వెంకన్న,ఏరుకొండ రాఘవేంద్ర,ఊరుపక్క భిక్షం,జోగు సులోచన,తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ జిల్లా కమిటీ ఎన్నిక

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29 :*



మణుగూరు మండల కేంద్రంలోని పంచముఖ వేదగాయత్రీమాత ఆలయం అయ్యప్పస్వామి పీఠం నందు అఖిలభారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్షులుగా పోతురాజు వెంకటరావు, ఉపాధ్యక్షులుగా బోర్ల శ్రీనివాసు, కార్యదర్శిగా నల్లపాటి సత్యనారాయణ, కోశాధికారిగా గుమ్మడివెల్లి శ్రీనివాసరావు, ఈసీ మెంబర్‌గా కారం వెంకటేశ్వర్లు, వంకా మల్లయ్య, జిమ్మా బాలకృష్ణ, పోతురాజు శ్రీనివాస్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సిరిశెట్టి రాజేష్, రాష్ట్రకార్యదర్శి కర్క సిద్ధు, రాష్ట్ర కోశాధికారి మూడా శ్రీనివాస్‌గుప్త, రాష్ట్ర ఉపాధ్యక్షులు డిల్లీ ఏడుకొండలు, మిట్టపల్లి సంపత్, డి.భాస్కర్, ఎ.మల్లేష్, కమాండెంట్ ఎల్లాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ ట్రైనింగ్‌లో జన విజ్ఞాన వేధిక కమిటీ

*మంగపేట సెప్టెంబర్29, ప్రభాతవార్త*

ప్రపంచ వృదయ ధినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక, శ్రీనివాసా గుండె చికిత్సాలయం వారు సంయుక్తంగా కాకాతీయ మెడికల్ కాలేజీలో సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆకస్మికంగా వచ్చే గుండె పోటుకు ప్రథమ చికిత్స అందించే సీపీఆర్ ట్రైనింగ్ డాక్టర్ రామక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈశిక్షణకు జెవీవీ ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు కొయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదిర్శ గడ్డి శ్రీనివాస్, హెల్త్ కమిటీ కన్వీనర్ మునిగాల రాకేష్ హాజరై సీపీఆర్ గురించి అవగాహణా కార్యక్రమంలో పాల్గొన్నారు. నర్సింహ, ఇతియాజ్, రోహిత్ హాజరై శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా జెవీవీ హెల్త్ కన్వీనర్ మునిగాల రాకేష్ మాట్లాడుతూ ఈశిక్షణ పొందిన తర్వాత వీరు కొంత మందికి శిక్షణ ఇచ్చి ములుగు జిల్లా అంతటా సీపీఆర్ పైన శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామక శ్రీనివాస్ ప్రొఫేసర్ లక్ష్మారెడ్డి, జెవీవీ ములుగు జిల్లా అధ్యక్షులు కొయ్యాడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్, జెవీవీ హెల్త్ కన్వీనర్ మునిగాల రాకేష్ పాల్గొన్నారు.

# పేద ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం

## -ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు దారా రమేశ్

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
పేద ఆర్యవైశ్యులకు ఆర్యవైశ్య మహాసభ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్ అన్నారు. ఆదివారం ఇల్లెందు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం కళ్యాణ మండపంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆర్యవైశ్య సంఘం మహాసభ జిల్లా కార్యదర్శి యెలుగూరి నగేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని పేద ఆర్యవైశ్యులకు, విద్యార్థులకు సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని వేళల్లో



సిద్ధంగా ఉంటామన్నారు. కొత్తకార్యవర్గం ఏర్పడి మూడు నెలల గడిచిన నేపథ్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. పేద వారికి గ్రూప్ ఇన్సు రెన్స్ ద్వారా రూ.లక్ష వరకు ఇన్సు రెన్స్ ఉచితంగా యేయించం జరిగిందన్నారు. జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ గల విద్యార్థులు చదువుల్లో వెనుకకు పోకుండా అన్ని విధాలా సహాయం అందిస్తామని స్కాలర్‌షిప్‌లను సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్య వైశ్య యువత చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. భవిష్యత్తులో ఆర్యవైశ్యులు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనదలిస్తే వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆర్యవైశ్యులు సమాజానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాత శ్రీనివాస్, ఇల్లెందు మండల, యువజన, మహిళా అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వర్‌ఆవు, ఆర్యపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అనుబాబు, పుల్లూరు జ్యోతి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేశ్, తల్లాడ సాయి, బసవయ్య, విజయ్, మధుబాబు, సైఫా రాజశేకర్, గందె సురేశ్, ఓరుగంటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరుగ్యారెంటీల అమలులో విఫలం

*గుండాల, ప్రభాతవార్త:*
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆరుగ్యారెంటీలంటూ హామీలిచ్చి ఎన్నికల్లో గెలిచాక హామల అమలును విస్మరించిందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. ఆదివారం గుండాలమండలంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఆళ్లపల్లి, గుండాల మండల కార్యదర్శులు పుణ్యం రంగయ్య, ఆర్ఎం నరేష్, మధు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఆరుగ్యారెంటీలపై స్పష్టత లేదన్నారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఎన్నికలకు ముందు ఎటువంటి షరతులు ఉండవని అధికారంలోకి వచ్చాక ఆంక్షలు విధిస్తూ రైతులను దగాచేస్తుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు



జారీచేయలేదని ఈ ప్రభుత్వమైనా కొత్త రేషన్‌కార్డులను జారీచేస్తుందని భావించిన ప్రజల ఆశలపై నిల్లు చల్లుతున్నారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో అలజడి సృష్టిస్తున్నారని బడాబాబుల ఇళ్లజోలికి పోకుండా కాయకష్టం చేసి రూపాయిరూపాయి పోగేసుకుని కట్టుకున్న ఇళ్లను నేలపాలు చేస్తూ నిలువనీడ లేకుండా చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆందోళనలు, నిరసనల చేసే వారిపై కేసులను నమోదు చేయడం మొదలెట్టిందని ప్రజా ఉద్యమాల్లో వాటికి బయపడేది లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నీగేశ్వర్‌రావు, ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్‌రావు, ఏఐటీఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, ఎన్డీ జిల్లా నాయకులు కొరం సీతారాములు, బుట్టి ప్రసాద్, పర్శిక రవి, బత్తిని సత్యం, పెండక్ర పెంటన్న, కృష్ణ, వెంకన్న, లాలయ్య, జరుపుల కిషన్, ఈసం మంగన్న, పాయం ఎల్లన్న, కల్తీ మల్లన్న, మల్యాల మల్లేష్, మానాల ఉపేందర్, లాలు, తాటి రమేశ్, కల్తీ ప్రమోద్, మోకాళ్ల ప్రసాద్, పూనెం ప్రశాంత్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

*టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 29:*
పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు మంజూరు చేయాలని, టేకులపల్లి మండలంలోని కోయగూడెం గ్రామ సభ మహాసభలో ఆదివారం ఆయన మాట్లాడారు...నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఇంటి స్థలం, ఇండ్లు లేక అనేక మంది నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు



చేయాలని కోరారు.. మండల కేంద్రంలో ఇంటి స్థలంలేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కుంజ రామస్వామి జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలో మండల కార్యదర్శి పూనెం స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కదుదుల వీరన్న, మాజీ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు కుంజ రామస్వామి పూనెం చంద్రశేఖర్‌చ భీమల నర్సింహారావు, పాపయ్య, గంగారపు వెంకన్న, నాగేశ్వరరావు, పూనెం రమేష్, వెంకటేష్, బాయమ్మ, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పట్టాలిచ్చిన వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*
భువనగిరి పట్టణ పరిధిలోని బొమ్మాయిపల్లికి చెందిన 700 సర్వే నెంబర్లో ప్రభుత్వం 105 మంది ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చారు. ప్లాట్లుగా మార్చి ఇళ్ల స్థలాలు కేటాయించకపోవడంతో పట్టాలు పొందిన బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తారకరామ నగర్ 12వ శాఖ వమా సభ కొత్త లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి కాలేదని, కాలేనిపై పాలకుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్టు కనిపిస్తుందని, ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా వల్దాస్ అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జర్నలిస్టులకు అండగా.. ప్రెస్ క్లబ్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*
ఇటీవల అనారోగ్యానికి గురైన జర్నలిస్టులు దండు కృష్ణ, సురుపంగ కుమార్‌లను కలిసి ఆదివారం ప్రెస్ క్లబ్ సొసైటీ నుండి ఒక్కరికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరే కుమార్, మల్లేశం చారి, లక్ష్మీనారాయణ చారి, కిషన్, బాబా,సురేష్ పాల్గొన్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నేతలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*
యాదగిరిగుట్ట మండలం లాప్య నాయక్ తండ గ్రామ పంచాయతీలో నరేంద్ర మోదీ పరిపాలన పథకాలకు ఆకర్షితులై మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యనారాయణ, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, ఎస్టీ మోర్చ మండల అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దీరావత్ మాంగ్య నాయక్, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి దీరావత్ మోతీలాల్ నాయక్ బీజేపీ లో చేరినట్లు బీజేపీ శ్రేణులు తెలిపారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలి






*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలంటే అవరోధంగా మారుతున్న సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని రావూస్ వైద్యశాల వైద్యులు డా.రవికుమార్, డాక్టర్ కల్పన అన్నారు. ఆదివారం పట్టణంలోని సాహితి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల డైరెక్టర్లు ఎంసి.నాగిరెడ్డి, మాదినేని శ్రీనివాసరావు, సుధాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అతిథులు, డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే లక్ష్యాన్ని ఎంచుకోవాలని అన్నారు. చాలా మంది విద్యార్థులు చదువులకంటే కూడా సెల్‌ఫోన్‌లకు ప్రాధాన్యతనిస్తూ తల్లిదండ్రుల లక్ష్యాలను నీరుగారుస్తున్నారని అన్నారు. ఇంటర్ విద్య చాలాకీలకమైనదని అన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలాన్ని విద్యార్థులు చదువుపై మక్కువ పెంచుకుని అధ్యాపకులు చెప్పే పాఠాలను అవగతం చేసుకుని మంచి మార్కులతో పాటు సబ్జెక్టులపై లోతైన అధ్యయనం చేసినప్పుడే పై తరగతుల్లో ఎంచుకునే అంశాలపై రాణించగలమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఇల్లెందు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2002 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు 20ఏళ్ల తర్వాత ఒక వేదికగా కలిసారు. ఆదివారం తాము చదువుకున్న ప్రభుత్వ డిగ్రీకళాశాలలో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కళాశాల కలియదిరిగారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి కళాశాల ఛైర్మెన్, డైరెక్టరైన పులిగిళ్ల మాధవరావు, దిండిగాల రాజేందర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కళాశాలలో చదువుకుని వివిధ రంగాలలో స్థిరపడం చూస్తే ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులందరూ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ కుటుంబంలా ముందుకు సాగాలని అన్నారు. కష్టసుఖాల్లో అందరూ బాగస్వామ్యులవుతూ స్నేహితులుగా మేమున్నామనే ధైర్యాన్ని ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా అథితులకు శాలువాలు, విజయానికి విటమిన్లు అనే పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పర్రె శ్రీనివాస్, అధ్యాపకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### బంజర సేవాసమితి పాఠశాలను సందర్శించిన జీఎం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*
గార్ల మండలంలోని బంజర సేవా సమితి పాఠశాలను ఇల్లెందు జీఎం జాన్ ఆనంద్ సందర్శించారు. ఆదివారం పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి పాఠశాల అభ్యర్థన మేరకు సీఎండి బలరాంనాయక్ స్పందించిన నేపథ్యంలో నిర్మాణానికి సంబందించి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో అదనపు గదుల నిర్మాణంపై చర్చించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో నిలవాలంటే పాఠశాల విద్య పునాది లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీ.వి మోహన్‌రావు, సివిల్ ఇంజినీర్ వెంకటేశం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## గోవిజ్ఞాన పుస్తకాల పంపిణీ, పరీక్షల నిర్వహణ

రాజాపేట ప్రభాతవార్త:

రఘునాథపురం పదవ తరగతి విద్యార్థులకు గోవిజ్ఞాన పుస్తకాల పంపిణీ చేసి పరీక్ష నిర్వహించారు. 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా(ఆర్ఎస్ఎస్) విభాగ్ కోశాధికారి (వ్యవస్థ ప్రముఖ్) కమటం రమేష్ మాట్లాడుతూ.. ఆవు సర్వరోగ నివారిణని, గోవులో సకల దేవతలు కొలువుంటారని, తల్లి తర్వాత తల్లి లాంటి ఆవు పాలు ఆరోగ్య ప్రాధాయిని అని అన్నారు. తెలంగాణ ప్రాంతము గో సేవా విభాగం ద్వారా ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, మొదట మండల స్థాయిలో, తర్వాత జిల్లా స్థాయిలో, ఆ తర్వాత ప్రాంత స్థాయిలో బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.

## కులాల మధ్య చిచ్చు పెడుతున్న తీన్మార్ మల్లన్న

### -రెడ్డి జాతిని అవమానించడం ఎమ్మెల్సీకి సబబు కాదు

### -రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ

### -రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డి స్పష్టీకరణ

రాజాపేట ప్రభాతవార్త:

ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడుతూ.. రెడ్డి జాతిని అవమాన పరుస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టే విధానాలపై రెడ్డి జేఏసీ ఏర్పాటు చేసి త్వరలో కోర్టును ఆశ్రయిస్తామని రెడ్డి జాగృతి అధ్యక్షులు మేక సోమిరెడ్డి స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఖండిస్తూ వివిధ పోలీస్ స్టేషన్‌లలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన అనంతరం ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా ఎన్నికల ముందు రెడ్డి కులస్తులను ఆశ్రయించి ఎమ్మెల్సీగా గెలిచిన అనంతరం రెడ్డి కులాల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం ఎంతవరకు న్యాయమన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొనసాగుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనే విషయాన్ని సోమిరెడ్డి గుర్తు చేశారు. రెడ్డి ఓట్లు, నాయకుల సహకారంతో గెలిచినర ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఆయన కోరారు. రెడ్లకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో త్వరలో కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## మృతి చెందిన కుటుంబాలకు బీర్ల ఐలయ్య సంతాపం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో జడల చంద్రశేఖర్ గౌడ్, కుర్రారం గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి తల్లి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జూకంటి ఐలయ్య కుటుంబాలను ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, పాండవుల బసవరాజు, గౌర బక్కయ్య, నమిల కేదార్ గౌడ్, ఇంజ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు నాగారం రేణుక ఆధ్వర్యంలో మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మండలంలో భారీగా మహిళలతో సభ్యత్వ నమోదు చేపిస్తానని స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ముందుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు చేస్తున్న సంక్షేమ పథకాలను మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రతి గడపకు వివరించి చెప్పాల్సిన బాధ్యత మన మహిళా నాయకులపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నమిలే నర్సమ్మ, ఉపేంద్ర, విజయ భాయ్, గ్రామ మహిళా అధ్యక్షురాలు ఆకిరేడ్డి ఉమా, అన్ని గ్రామాల మహిళా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ చంద రమేష్‌కు డిసిఈపీ బుస్స రమేష్ సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన చందా రమేష్‌ను శనివారం డీసీఈబీ అధికారి బుస్స రమేష్ సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి తదితరులు ఉన్నారు. శాలువా పూలమాలతో బుస్స రమేష్ సత్కరించారు.

## పుస్తక సమీక్ష పోటీలలో సాత్విక్‌కు జాతీయ స్థాయి బహుమతి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

ఉరిమళ్ళ ఫౌండేషన్ ఖమ్మం వారు జాతీయ స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పుస్తక సమీక్ష పోటీలలో అశ్వారావుపేట పట్టణానికి చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయికుమారా చార్యులకు ప్రత్యేక బహుమతి లభించింది. ఖమ్మం మంచికంటి భవన్‌లో ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షురాలు ఉరిమళ్ళ సునంద అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభలో సాత్విక్ ఈ బహుమతి అందుకున్నాడు. విద్యార్థులకు మొదటిసారిగా పుస్తక సమీక్షలు నిర్వహించినందుకు వీరికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం లభించింది. జామవా సాహిత్యవేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాస్, సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, భోగోజు ఉపేందర్, అక్షరాల త్రోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్లు ఉపేందర్‌లు ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు. సాత్విక్ స్థానిక సూర్యస్కూల్‌లో 10వ తరగతి చదువుతూ బాల కథకుడిగా రాణిస్తూ అనేక బహుమతులను అందుకున్నాడు. మొదటిసారిగా నిర్వహించిన ఈ పుస్తక సమీక్ష పోటీలలో కూడా బహుమతి లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పిడుగు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

దమ్మపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



మండల పరిధిలోని జగ్గారం శివారు బూరుగుగుంపు గ్రామంలో ఇటీవల పిడుగు పాటుకు గురై గాయపడి చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బాధిత కుటుంబాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం పరామర్శించారు. గ్రామంలోని మడివి సీతమ్మ, మడివి దుర్గమ్మ, ఊకే రత్తమ్మలను పరామర్శించిన జారె వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే జారె మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ద్వారా బాధితులకు ఉచిత చికిత్స అందించారు. అనంతరం గ్రామంలోని శతాధిక వృద్ధురాలు ఊకే బూదమ్మతో జారె కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం చేసిన తండా వాసులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండలంలోని సంత్య తండా ప్రజలు ఆదివారం నుండి మద్యపాన నిషేధం చేస్తున్నట్లు తీర్మానం చేశారు. తండాలో మద్యం అమ్మరాదని, మద్యానికి బానిసలై ఆర్థికంగా, విద్యాపరంగా, వెనుకబడి పోతున్నారని, ఎన్నో కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో చిందర బంధమవుతున్నాయని, మద్యం సేవించి బాధ్యత లేకుండా ఇంట్లో ఆడశాల్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఇది గమనించిన తండా ప్రజలు ఇలాంటి పరిస్థితి మరొక ఇంటికి రావద్దని తండాలో సంపూర్ణంగా నిషేధించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసు వారి సహకారంతో తండాలో యువకులు, ప్రజలు సమక్షంలో బహిరంగంగా ర్యాలీ నిర్వహించారు. తండాలోని బెల్టు షాపులకు సూచనలు అందజేశారు. ఈ నిర్ణయాన్ని అతిక్రమించినచో చట్ట పరమైన చర్యలకు అర్హులు అవుతారని, మద్యం అమ్మినచో లక్ష రూపాయల జరిమానా విధిస్తున్నట్లు తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌కు ఆయాను నియమించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి లోని అంగన్వాడీ సెంటర్ 2లో ఆయా పోస్టును భర్తీ చేయాలని అంగన్వాడీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఆయా చనిపోవడంతో అంగన్వాడీ కేంద్రంలో పోస్టు ఖాళీగానే ఉందని అన్నారు. పిల్లలకు ఆయా లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 6 నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలు 60 మంది ఉన్నారని, ప్రీ స్కూల్ పిల్లలు 20 మంది ఉన్నారని, తల్లులకు పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేయడానికి, అంగన్వాడీ సెంటర్‌లో అన్ని పనులు అంగన్వాడీ టీచర్ ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ముస్లిం కమిటి సదర్‌గా వలీపాషా


అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



అశ్వారావుపేట ముస్లిం కమిటి అధ్యక్షుడు(సదర్)గా పట్టణానికి చెందిన షేక్ వలీపాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక జామియా మసీద్‌లో జరిగిన ముస్లిం కమిటి సమావేశంలో ఈ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. గత కొంతకాలంగా సదర్‌గా పనిచేస్తున్న ఆసిఫ్ పదవీ కాలం ముగియడంతో ఈ అధ్యక్ష ఎన్నికపై తాత్సారం జరుగుతూ వచ్చింది. ఎట్టకేలకు ఆదివారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు అబ్దుల్ రెహ్మాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షులుగా షేక్ వలీపాషా ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సెక్రటరీగా ఎండి నజీర్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె సర్దార్, కోశాధికారిగా జానీపాషా, జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌కె రెహమత్, ఎస్‌కె యాకూబ్‌లతో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు రెహ్మాన్(బాబ) మాట్లాడుతూ నూతన కమిటీ పదవీ కాలం రెండు సంవత్సరాలు కొనసాగుతుందని అదే విధంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటి ముస్లింల సమస్యలను పరిష్కరించడానికి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుకోవడానికి తోడ్పడాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పంచాయతీ తుది ఓటరు జాబితా విడుదల

దమ్మపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు త్వరలో జరుగు సాధారణ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితాను అధికారులు విడుదల చేశారు. ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సహాయ జిల్లా ఎన్నికల అధారిటీ ఎంపిడిఓ నోటీస్ బోర్డులో ఓటరు జాబితాను ప్రచురించారు. మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు గాను త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024కు సంబంధించి మొత్తం ఓటర్లు 43,835 ఉండగా ఇందులో పురుషులు 21046, మహిళ ఓటర్లు 22789 ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ఐటిడిఏ డివిజనల్ స్థాయి క్రీడా ఎంపికలు



దమ్మపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

దమ్మపేట డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలలో ఐటిడిఏ పరిధిలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీలను శాసనసభ్యులు జారె ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ క్రమంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా అండర్ 14, అండర్ 17 విభాగాల్లో బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్‌లలో ఈ పోటీలు క్రీడల అధికారి బొల్లి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగాయి. కాగా దమ్మపేట పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు, పిఇటిల సమక్షంలో ఈ క్రీడా ఎంపికల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంచార్జిలు సున్నం రామారావు, నాగేష్, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన అటవీశాఖ జోనల్ క్రీడలు

## పోటీల్లో పాల్గొన్న ఐదు జిల్లాల అటవీ అధికారులు, సిబ్బంది

లక్ష్మీదేవిపల్లి, (ప్రభాతవార్త):

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఆదివారం నుంచి భద్రాద్రి జోనల్ స్థాయి అటవీశాఖ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభించారు. వరంగల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డి.భీమా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బెలూన్లను గాల్లోకి వదిలారు. అటవీశాఖ పతాకాన్ని




ఎగురవేశారు. ఈ సందర్భంగా అటవీశాఖ మార్చ్‌ఫాస్ట్ నిర్వహించి అటవీసిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన అటవీ అధికారుల నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు అందరూ



పోటీల్లో పాల్గొని వివిధ క్రీడాంశాల్లోఉల్లాసంగా పాల్గొన్నారు. సోమవారం నాటితో ఈ పోటీలు ముగుస్తాయి. ఆటల్లో ప్రతిభ కనపర్చిన ఉద్యోగులకు షీల్డ్ బహుమానంతో పాటు వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని అధికారులు తెలిపారు.

## కోటమైసమ్మ జాతర ఆహ్వాన పత్రిక విడుదల



కారేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ జాతర నిర్వహణకు సంబందించిన ఆహ్వాన పత్రికను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఆదివారం విడుదల చేశారు. అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ వరకు ఆలయంలో అమ్మవారి శరన్న నవరాత్రులను నిర్వహించనున్నట్లు వరస ట్రస్ట్ ఫౌండర్ పర్సా పట్టాభి రామారావు దేవాదాయశాఖ ఈవో కొండకింది వేణుగోపాలచార్యులు తెలిపారు. జాతరకు సంబందించిన విస్తృత ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. 3న గణపతి పూజ పుణ్యావచనం లలిత సహస్రనామ, కుంకుమార్చనతో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అక్టోబర్ 12న విజయదశమి రోజున జాతర ప్రారంభమై 5రోజుల పాటు నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా దేవాదాయశాఖ సిబ్బంది త్రాగునీరు విద్యుత్ పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాసశర్మ, దేవాదాయశాఖ సిబ్బంది పగడాల మోహనకృష్ణ, మూడు మోహన్, పర్సా సాయి పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ,భరోసా విడుదల చేయాలి...

కారేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):




విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంద పరిశ్రమ మాదారం డోలమైట్ మైన్స్ సంస్థ పరిసర గ్రామాలకు అభివృద్ధికి విశాఖ స్టీల్ ప్లాంట్ నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావులు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మండలం మాదారం 1.2శాతం మహాసభలు నిర్వహించారు. ఈ శాఖ సభలో వారు మాట్లాడుతూ.... మాదారం పరిసర గ్రామాలు అభివృద్ధిని ఆశించి ఆ ప్రాంత రైతులు వందలాది ఎకరాల భూమిని డోలమైట్ మైన్స్‌కు ఇచ్చారని తెలిపారు. మైన్స్ యాజమాన్యం భూ నిర్వాసితులకు ఉద్యోగాలు రాకపోగా ఆ పరిసర ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మైన్స్ నుండి అందుతున్న డీఎంఎఫ్ నిధులు ప్రభావిత ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలించి పాలకులు మోసం చేస్తున్నారని విమర్శించారు. తుఫాన్‌తో ఈ ప్రాంత రైతులు వందలాది ఎకరాలలో పంట నష్టపోయారని వారికి పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు రుణమాఫీ రుణమాఫీ రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. పొట్లకాయల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో మాదారం వయా గుంపెళ్లగూడెం మీదిగా కారేపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మించాలని, స్థానిక రోడ్డు సైడ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలని, అర్హులైన తెల్లరేషన్ కార్డులు, పక్కా ఇండ్లు మంజూరు చేయాలని తీర్మానించారు. మాదారం 1.2శాఖల కార్యదర్శులుగా పాపినేని నాగేశ్వరరావు, జి వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, తుమ్మెట్ల రామమూర్తి, జడల నాగేశ్వరరావు, కంచం కోటయ్య, భాగం వెంకటప్పారావు, కప్పెర రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవ సంఘు జిల్లా అధ్యక్షుడిగా భూక్యా రాంకిషోర్ నాయక్




కారేపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):

ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ )ఏఐబిఎస్ఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన భూక్యా రాంకిషోర్‌నాయ్‌ను నియమించారు. దీనికి సంబంధించి నియామక పత్రాన్ని ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ రాజునాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా కిషోర్ నాయక్ మాట్లాడుతూ... తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు రాజునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను బంజారా జాతి అభ్యున్నతి కోసం పని చేస్తానని తెలిపారు.

## హతిరాంకు బీఆర్ఎస్ నాయకులు నివాళి....



కారేపల్లి, సెప్టెంబర్ 29,, (ప్రభాతవార్త):

కొత్తూరుతండా గ్రామానికి చెందిన ధారావత్ హతిరాం ఐటీఐవల కరెంట్ షాక్‌తో ఆదివారం మరణించారు. హతిరాం చిత్రపటానికి మండల బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్‌నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ సర్పంచ్ ధారావత్ కిషన్, బన్సిలాల్, ఎస్‌కె గౌసుద్దీన్, ధారావత్ వికాస్, బొల్లి అప్పారావు, ముని హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి.

కారేపల్లి,సెప్టెంబర్ 29,, (ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ కోరారు. ఆదివారం కారేపల్లిలో సభ్యత్వ నమోదును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ 100మందిని సభ్యులుగా చేర్పించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లక్ష్యంగా క్షేత్రస్థాయిలో భారీ సభ్యత్వ నమోదును చేపట్టాలని పిలుపునిచ్చారు. బలమైన నాయకత్వం కోసం ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మండల అధికార ప్రతినిధి తురక నారాయణ, మండల ఉపాధ్యక్షులు ఈసం భాస్కర్, పోతు వీరబాబు, సారయ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## వేద పాఠశాలకు ఐరన్ టేబుల్ బహూకరణ



వైరా, సెప్టెంబర్29,(ప్రభాతవార్త):

వైరా లయన్స్‌క్లబ్ వారి ఆధ్వర్యంలో పుతుంబాక ఇంద్రాణి వేద పాఠశాలకు ఐరన్ టేబుల్‌ను బహూకరించారు. అనంతరం వేద పాఠశాలలో వేద పాఠశాల ఆచార్య దంపతులకు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు గడియారం బహూకరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్, చింతోజు నాగేశ్వరరావు, చింతోజు సీత హనుమాయమ్మ, చెరుకూరి శ్రీనివాసరావు, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఎలక్ట్రీషియన్ తమ వృత్తిలో జాగ్రత్తలు తీసుకోవాలి - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు నయీంఖురేషి





కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త):

ప్రతీ ఎలక్ట్రీషియన్ తమ వృత్తిలో జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు నయీంఖురేసి అన్నారు. స్థానిక ఉర్దూఘర్‌లో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అండ్ టెక్నీషియన్స్ ట్రేడ్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రైవేట్ ఎలక్ట్రీషన్, టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జడల అంజయ్య ఆధ్వర్యంలో ఖురేషిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమీషనర్ షర్ఫుద్దీన్, సివిల్ ఇంస్ట్రక్టర్ హెప్సిబా, బాలరాజు, రఘురాం, హసీమ్, షరీఫ్, ఎండీ షరీఫ్, ఎండీ సమద్, బాలకృష్ణలు పాల్గొన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం అధ్యక్షుడిగా నరసింహారావు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త):



జిల్లాకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాస్థాయి సంఘం పరిపాలనా సాధారణ సంఘాన్ని ఎన్నుకోవడం ప్రధాన ఎజెండాగా నిలిచింది. సంఘం నాయకత్వాన్ని, కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయడం, ఇది అధికారుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం పనిచేస్తుంది. సమావేశంలో పాల్గొన్న సభ్యులందరి అంగీకారంతో కింది నిర్ణయాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. గౌరవ అధ్యక్షుడిగా కే.లక్ష్మణ్‌రావు, అధ్యక్షుడు బి.నరసింహారావు, ఉపాధ్యక్షులుగా సందీప్, రమేష్, విజయ్, సాహిత్య, ప్రధాన కార్యదర్శిగా పి.శ్రీనివాసరావు, అనూష, రవీందర్‌లను ఎన్నుకున్నారు.

# లారీ యూనియన్ ఎన్నికల్లో " రావి ప్యానెల్ " కు ఘన విజయం

### అధ్యక్ష,కార్యదర్శులుగా

### నాగేశ్వరరావు, రమేష్ రెడ్డి ఎన్నిక



*సత్తుపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి లారీ అండ్ టిప్పర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు జరిగిన హోరా హోరీ ఎన్నికల్లో రావి నాగేశ్వరరావు ప్యానెల్, దావూద్ ప్యానెల్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఒక్కొక్క ప్యానెల్‌లో ఐదుగురు అభ్యర్థులు చొప్పున రంగంలో ఉండి దాదాపు ఐదు రోజులపాటు ప్రచార హోరు నిర్వహించి ఎవరి ప్యానెల్‌కు వారు గెలుపు ధీమాలో నిమఘ్నమై నేడు ఆదివారం జరిగిన పోలింగ్‌లో రావి నాగేశ్వరరావు ప్యానెల్ విజయ దుందుబి మ్రోగించి ఘన విజయం సాధించింది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4. గంటల వరకు జరిగిన పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియను కిష్టారం హైస్కూల్‌లో పోలీసు బందోబస్త్ మధ్య లెక్కించడం జరిగింది. అడ్వకేట్ బాషా పర్యవేక్షణలో ఎన్నికల అధికారులుగా ఎం.హుస్సేన్, పి.రమేష్‌లు వ్యవహరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగగా, ఈదిగువ తెలిపిన వారు ఎన్నికైనారు. అధ్యక్షుడిగా రావి నాగేశ్వరరావుకు 238 ఓట్లు పోలవగా, సమీప అభ్యర్థి షేక్ . దావూద్ 148 ఓట్లు రాగా, నాగేశ్వరరావు సమీప అభ్యర్థిపై 90 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడుగా ఎస్‌కె. ఖలీల్‌కు 235 ఓట్లు రాగా, సమీప అభ్యర్థి పి. కోటి రెడ్డికి 150 ఓట్లు వచ్చాయి. 85 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కార్యదర్శిగా కొండపల్లి రమేష్ రెడ్డికి 217 ఓట్లు పోలవగా, సమీప అభ్యర్థి పివిఎల్ . ప్రసాద్ 168 ఓట్లు వచ్చాయి. 49 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. సంయుక్త కార్యదర్శి పాలకుర్తి దాసు 223 ఓట్లురాగా, సమీప ప్రత్యర్థి ఎం. గోపాల కృష్ణకు 160 ఓట్లు పోలయ్యాయి. 63 ఓట్లు మెజార్టీతో విజయం సాధించారు. కోశాధికారి ఎస్‌కె. మౌలాలికి 212 ఓట్లు రాగా, సమీప అభ్యర్థి నీలగిరి విజయ్ కుమార్‌కు 166 ఓట్లు పోలయ్యాయి. 46 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికల్లో అత్యధికంగా అధ్యక్షుడు రావి నాగేశ్వరరావుకు 90 ఓట్లు మెజార్టీరాగా, కోశాధికారి ఎస్‌కె. మౌలాలికి స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు. ప్రశాంతవాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించినటువంటి ది లారీ అండ్ టిప్పర్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులందరికీ అధ్యక్ష, కార్యదర్శులు రావి నాగేశ్వరరావు, కొండపల్లి రమేష్ రెడ్డిల రావి ప్యానెల్ తరుపు పేరు, పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రావి నాగేశ్వరరావు ప్యానెల్‌కు సత్తుపల్లి మరియు కిష్టారం గ్రామానికి చెందిన పలువురు వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# సత్తుపల్లి వార్త

**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## గోవిందు రోషమ్మకు పలువురు నివాళులు



*తల్లాడ, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త)*

ఇటీవల మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గోవిందు రోషమ్మకు పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆదివారం ఆమె దశదినకర్మ కావడంతో పలువురు ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. వీరిలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్తా శ్రీనివాసరావు, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, దొడ్డా శ్రీను, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మారెళ్ళ లక్ష్మణ్‌రావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కరరావు, డి. వెంకటలాల్, నల్లమోతు మోహన్‌రావు, పగడాల లచ్చిరెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, తవిడిశెట్టి యుగంధర్, తుమ్మలపల్లి రమేష్ మారెళ్ళ మల్లిఖార్జున్, తాళ్ళ జోసెఫ్, మారెళ్ళ దేవేందర్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి పితృవియోగం

### ఎమ్మెల్యే డా. రాఘమయి దంపతుల సంతాపం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):*

రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితండ్రి పురుషోత్తమరెడ్డి ఆదివారం ఆకిస్మికంగా మృతి చెందారు. మృతివార్త తెలిసిన ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలినియజేశారు.

## రేపు ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్రవాహనాల వేలం

*సత్తుపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):*

సత్తుపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో ఉన్నటువంటి రెండు ద్విచక్రవాహనాలు వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదివారం పత్రికలకు తెలిపారు. తెలిపారు. 1వ తేదీ (మంగళవారం) ఎక్సైజ్ స్టేషన్‌లో 11.30 గంటలకు నిర్వహించే ఈ వేలంపాటలో పాల్గొనేవారు 50శాతం ధరావత్ సొమ్ము చెల్లించాలని, ఎవరకైతే వాహనం వేలంపాటలో దక్కుతుందో ఆ వ్యక్తి వేలంపాటలో పాడిన మొత్తాన్ని మరియు అధనంగా జిఎస్టి 18శాతం చెల్లించాల్సి వస్తుందని సిఐ తెలిపారు. వేలంపాటలో వాహనాలు దక్కించుకున్న వారు సొమ్ములు మొత్తం చెల్లించని యెడల అతని ధరావత్ సొమ్ము తిరగి ఇవ్వడం జరగదని, ప్రభుత్వానికి చెందుతుందని తెలిపారు.

## సిపిఐ బలోపేతానికి సమష్టిగా కృషి చేద్దాం

*ఇల్లెందు టౌన్, (ప్రభాతవార్త):*

సిపిఐ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇక్కడ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. ఇల్లెందుకు పూర్వవైభవం వచ్చేలా కృషి చేస్తానని సింగరేణికి పుట్టినిల్లైన బొగ్గుట్టలో భూగర్భగనులను ఏర్పాటు చేసేందుక చట్టసభలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఇల్లెందు అభివృద్ధికి, పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అందరూ సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలతోపాటు, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. సిపిఐ, అనుబంధ సంఘాలు నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజాపోరాటాల్లో ముందుంటుందన్నారు. గత ఎన్నికల సమయంలో చాలా మంది పార్టీని వీడారని తిరిగి మాతృ పార్టీలోకే రావడం సంతోషంగా ఉందన్నారు. ఇల్లెందు ప్రాంతంలో సిపిఐకి మంచి పట్టుందని అన్నారు. రానున్న పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్ ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించడానికి నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల వాటాను ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ సమావేశంలో తిరిగి మాతృసంస్థలో చేరినవారికి కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, కె.సారయ్య, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, బందం నాగయ్య, బందం నాగయ్య, ఐలయ్య, నజీర్, కుమ్మరి రవిందర్, చంద్రకళ, గుగులోత్ రామ్‌చందర్, గడాను నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

## తిరుపతిలడ్డూ కల్తీపై - భక్తులు ప్రాయశ్చిత పాదయాత్ర



*సత్తుపల్లి, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త):*

తిరుముల తిరుపతి దేవస్థానంలో లడ్డూ అపవిత్రం అయినందుకు వెంకటేశ్వర స్వామి భక్తుల నుండి తీవ్ర నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. అంతటి పవిత్రమైన కలియుగ వైకుంఠ శ్రీ వెంకటేశ్వరస్వామివారి సన్నిధిలో లడ్డూని అపవిత్రం చేసినటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన శ్రీ రామాలయ, భక్తాంజనేయ స్వామివార్ల ఆలయాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆదివారం కందుకూరులో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు ప్రాయశ్చిత పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్ర దాదాపు 4.30 గంటల పాటు చెప్పులు లేకుండా మాత్రుమూర్తులు ఎర్రని ఎండను సైతం లెక్క చేయకుండా వెంకటేశ్వరస్వామివారిని గోవింద నామ స్మరణలు చేసుకుంటూ ఆలయానికి చేరుకొని అందరూ ప్రత్యేక పూజలు చేసి లడ్డూ ప్రసాదం అపవిత్రం చేసిన దోషులను వెంటనే శిక్షించాలని వారు స్వామి వారిని ప్రార్థించారు. తిరుమల తిరుపతి దేవస్థానంతో సహా, వివిధ దేవాయాల్లో తిష్ట వేసిన అన్ని మతస్తులను ప్రభుత్వాలు జోక్యం చేసుకొని వారిని తొలగించాలని ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తి భావం కలిగిన వారిని మాత్రమే ఉద్యోగంలో నియమించాలని హిందూ ధర్మం రక్షణ కోసం సనాతన ట్రస్టు బోర్డును ఏర్పాటు చేయాలని దేవాయాలన్నింటిని దేవదాయశాఖ వేరు చేయాలని భక్తులు డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటి దుస్సంఘటనలు జరగకుండా దోషులను కఠినంగా శిక్షించాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామివారిని కోరారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 29 - (ప్రభాతవార్త):*

పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉదయం నుంచి పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు తదితర మొక్కులను చెల్లింపుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అవసర క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లు చేశారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలి



*తల్లాడ, సెప్టెంబర్ 29, (ప్రభాతవార్త)*

అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. సిపిఎం పార్టీ తల్లాడ మండలం రెడ్డిగూడెం శాఖ మహాసభ కామ్రేడ్ సీతారం ఏచూరి ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు దాటినా కానీ ఇంత వరకు రేషన్ కార్డులు లేకపోవడం, పెన్షన్లు రూ. 4వేలకు పెంచుతానని అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పథకం ఆరు పథకాలను వెంటనే అమలుచేసి ప్రజలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో సిపిఎం పార్టీ పోరాటాలు సిద్ధం కావాల్సి వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్, షేక్ నన్నేసాహెబ్, రాజబోయిన సైదులు, కోటగిరి నవీన్, తల్లపురెడ్డి రమణారెడ్డి, దూళ్ళ వీరయ్య, వంశీ, సురేష్ పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ ఏఈఈ డి.వినోద్ బదిలీ

*కామేపల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):*

మండలంలో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న ధారావత్ వినోద్ రామగుండంకుబదిలీ అయ్యారు.వినోద్ మండలంలో మూడున్నర ఏళ్ల పాటు బాధ్యతయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి వృత్తికే వన్నెతెచ్చి ఆదర్శంగా నిలిచారు. వినోద్‌కు వర్క్ఇన్స్‌పెక్టర్ సుమంత్,లస్కరులు శాలువా కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు.

# చేసే సేవను బట్టే సమాజంలో తగిన గుర్తింపు

## చార్డ్ సంస్థ 30 వసంతాల వేడుకలో వక్తలు

కామేపల్లి, ప్రభాతవార్త:

సామాజిక సేవ రంగంలో చార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థది ప్రత్యేక స్థానమని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ప్రముఖ వైద్యులు, ఖమ్మం శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, ప్రముఖ సామాజిక వేత్త,జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత చిలుముల రమేష్‌లు అన్నారు.కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలోని చార్డ్ సంస్థ కార్యాలయంలో చార్డ్ సంస్థ 30 వసంతాల వేడుకను ఆ సంస్థ అధ్యక్షులు సామల బాబు ఆధ్వర్యంలో ఆదివారం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.వేడుకను పురస్కరించు కొని సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయ నేతలకు,మాతృమూర్తి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.30 వసంతాల వేడుక విశిష్టతను అధ్యక్షులు సామల బాబు, ఉపాధ్యక్షులు జి.రామనాథం, కార్యదర్శి పుచ్చా ప్రభాకర్‌లు వివరించారు.అనంతరం సంస్థ



ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల ప్రగతి నివేదికను వివరించారు.అందుకు సంబంధించిన ప్రత్యేక బుక్ లెట్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, డాక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సమాజంలో చేసే సేవను బట్టే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.సామాజిక సేవా దృక్పథాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు.సంస్థ అధ్యక్షులు సామల బాబు 40 వసంతాలు సామాజిక సేవారంగంలో పూర్తి చేయడం, చార్డ్ సంస్థను స్థాపించి 30 వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకోవటం ప్రశంసనీయమన్నారు.ఆ సంస్థ సేవలను అభినందించారు.సభ అనంతరం సామలబాబు, హైమావతి దంపతులను శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి



సేవలను కొనియాడారు.అదే విధంగా ముఖ్య అతిథులుగా హాజరైన మేకల మల్లిబాబు యాదవ్, డాక్టర్ జీవి,ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్‌ను చార్డ్ సంస్థ ప్రతినిధి బృందం శాలువా కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడి జ్ఞాపికను అందజేశారు.పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ 30వసంతాల వేడుకలో కృష్ణారావు, నర్సింహారావు, చిన్నప్ప, శంకర్, నవీన్, గుగులోత్ రాందాస్, అజ్మీర లక్ష్మణ్, లాలు, రాజేష్, జరపల దశరథ్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, శేఖర్, సాయి, చార్డ్ సంస్థకు చెందిన జర్పల రవీందర్, భీముడు, గ్రామస్తులు, లబ్దిదారులు, రైతులు, గిరిజనులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సామాజిక సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కమ్యూనిస్టులదే: సైదులు

మోతె,29సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రజా పోరాటం రథసారథి సిపిఎం అని ,భవిష్యత్‌లో రానున్న కాలమంతా కమ్యూనిస్తులదేనని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అన్నారు. ఆదివారం మోతె మండల కేంద్రానికి చెందిన ఎల్లబోయిన రామ్మోహన్ ఆధ్వర్యంలో వివిద పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం ,ప్రజా సంఘాల్లో 5 కుటుంబాలు చేరాయి.వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతె మండలంలో సిపిఐ ఎం నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషదాయకం అని అన్నారు.పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామన్నారు.పార్టీలో చేరిన కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పోరాటాలకు వ్యతిరేకంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరినవారిలో మోతె గ్రామానికి చెందిన కోరదల కృష్ణ,మేకల ఉపేందర్, అండం వెంకటేశ్వర్లు, నాగయ్యగూడెం గ్రామానికి చెందిన బొర్రాజు వెంకన్న, శ్రీనులు ఉన్నారు.ఈ కార్యక్రమలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు చర్లపల్లి మల్లయ్య, సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు జంపాల స్వరాజ్యం,సిపిఎం మండల నాయకులు ఏల్లబోయిన రామ్మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం బలహీన వర్గాలు ఉద్యమించాలి

గుండాల ప్రభాతవార్త:

మహాత్మ జ్యోతిరావు పూలే, మహాత్మ సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని బలహీన వర్గాలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని పూలే విగ్రహ ప్రతిష్ట కమిటీ ఛైర్మన్ నల్ల సోమల్లయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విగ్రహ నిర్మాణ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన వ్యక్తుల ఆశయాలను భావితరాలకు వివరించేందుకు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొని నిర్మాణ కమిటీ బాధ్యతలను తీసుకున్నారు. ఇందులో నిర్మాణ కమిటీ ఛైర్మన్ గానల్ల సోమల్లయ్య, కన్వీనర్ ఈరసరపు యాదగిరి గౌడ్‌తో పాటు 20 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డమీద పాండరి, నిర్వాహణ కమిటీసభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, కుసుమని హరిచంద్ర, సూదగాని రామచంద్రయ్య గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, చిందం ప్రకాష్, నల్ల సుభాష్, దేవనబోయిన లింగయ్య, పొడిచేటి వెంకన్న, కొడపర్తి భాస్కర్, మద్దెపురం రాజు, పోతరబోయిన సత్యనారాయణ, మాదరబోయిన శ్రీనివాస్, జంపాల కొమురయ్య, గడ్డమీది మహోదయ, వల్లందాసు ప్రభాకర్, దేవనబోయిన ఐలయ్య, మజ్జిగ రమేష్, అన్నెపర్తి యాదగిరి, అంబాదాస్, విజయ్ కుమార్, కొండల్ రావు, చిప్పలపల్లి సోమన్న, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామేపల్లి సొసైటీ కార్యాలయంలో మహాజన సభ

కామేపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో సోమవారం ఉదయం 11గంటలకు సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన మహాజన సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య ఆదివారం తెలిపారు.ఈ సభలో ఆడిట్ రిపోర్ట్ ఆమోదం, మరణించిన వారి సభ్యుల వారసులకు వారసత్వ హక్కు కల్పించుట, అంచనా బడ్జెట్‌ను ఆమోదించడం జరుగుతుందన్నారు.సకాలంలో పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొని మహాజన సభను విజయంతం చేయాలని ఆయన కోరారు.

## నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నాగార్జునసాగర్ 29 ప్రభాతవార్త

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) అనుబంధ నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎన్నుకున్నారు. నాగార్జునసాగర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా పాకాల నరసింహ, టికె ప్రకాష్, గౌరవాధ్యక్షులుగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా సిహెచ్.రాజు, కోశాధికారిగా జి.సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా పిఎల్ఎన్.శర్మ, కె.అప్పారావులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో నల్గొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలిమేల నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు, గిరిధర్, శ్రీనివాస్, రామకృష్ణ, యాదగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా నగేష్‌కు సన్మానం

శాలిగౌరారం 29 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి అక్షర ప్రతిభ పురస్కారాలకు నల్లొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన తుల నగేష్ ఎంపికయ్యారు. అక్షర ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయిలో అక్షర ప్రతిభ పురస్కారాలకు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఎంపికైన ఉపాధ్యాయులకు శనివారం రాత్రి సూర్యాపేటలోని లక్ష్మి గార్డెన్‌లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం తుల నగేష్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (చెరువుగట్టు)లో హింది ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఏఎంసి ఛైర్మన్ వెన్నపూసలను సన్మానించిన గోకుల కృష్ణ సేవా సమితి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములును ఆదివారం ఖమ్మం నందు గోకుల కృష్ణ సేవా సమితి ఆధ్వ ర్యం లో ఘనంగా సన్మానించారు. ఏఎంసి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములుకు పూలమాల వేసి శాలువా కప్పి వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూరాకుల నాగభూషణం, సంఘం నాయకులు ముడుమంతల గంగరాజు, కార్పోరేటర్ వలరాజ్ శ్రీనివాస్ , ఇర్ల ప్రసాదు, మీగడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు 50వసంతాల సభను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ లోని ఠాకూర్ ఆడిటోరియం నందు జరుగనున న్న పిడిఎస్‌యు 50వసంతాల స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని పలువురు పూర్వ, ప్రస్తుత పిడిఎస్‌యు విద్యార్థులు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు పిడిఎస్‌యు 50వసంతాల పోరుబాటలో పూర్వ, ప్రస్తుత పిడిఎస్‌యు విద్యార్థుల సమ్మేళనం పూర్వ పిడిఎస్‌యు విద్యార్థి నాయకుడు సన్నాయిల పరమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యు స్వర్ణోత్సవ సభల పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు పాలకవర్గాలు ప్రజల కోసం పని చేసే ఉద్యమ నాయకుల పై ఎంతటి నిర్బంధాలు, అణచివేతలు, చిత్రహింసలకు గురి చేస్తున్నదనే విషయాలను పిడిఎస్‌యు పూర్వ, ప్రస్తుత నాయకులు సమావేశంలో చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు పూర్వ, ప్రస్తుత నాయకులు కర్నాటి రవీందర్, న్యాయవాది తిరుమలరావు, గోగినేని వెంకట సీతారామారావు, శివరాం, మారగాని నాగయ్య, సిపై పుల్లయ్య, పగిడికత్తుల రామదాసు, ఎం.రవి, పగిడికత్తుల నాగేశ్వరరావు, చిర్రా రవి, పెద్దపాక వెంకటేశ్వర్లు, పమ్మి రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



నేలకొండపల్లి మండలం నందు బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని నేలకొండపలి ్ల మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. మండలంలో బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం సుర్దేపల్లి గ్రామం నందు బిజేపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంను ఆయన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజేపి బూత్ ఇంచార్జ్ కర్లపూడి విజయకుమార్, మండల బిజేపి నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, సతీష్ , గోపి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రభుత్వ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

**-యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి డిమాండ్**

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 29,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఖమ్మంలో ప్రభుత్వ యూనిర్శిటీ ఏర్పాటు ఈ విద్యా సంత్సరమే ప్రకటించాలని లేదా జిల్లాలోని డిగ్రీ కళాశాలలను కలిపి క్లస్టర్ యూనివర్శిటీగా వెంటనే ప్రకటించాలని, యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ డిమాండ్ చేసింది. అందుకోసం స్థానిక మంత్రులు కృషి చేయాలని కోరారు. ఆదివారం సంఘం అధ్యక్షులు నల్లమోతు తిరుమలరావు అధ్యక్షతన స్థానిక విడిఓ కాలనీలో జరిగిన కార్యవర్గ సమావేశం ఈ మేరకు తీర్మానించింది. సమావేశ వివరాలు విలేకరుల సమావేశంలో యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వీరెల్లి ఆనంద్‌కుమార్ పత్రికలకు వెల్లడించారు. ఇటీవల జరిగిన యస్ఆర్‌బిజియన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అపూర్వ సమ్మేళనం విజయవంతం చేసిన పూర్వ విద్యార్ధులకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా కళాశాల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినున్నట్లు వారు తెలిపారు. యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలలో 13పిజీ కోర్సులు నిర్వహిస్తున్నప్పటికీ వసతులు తరగతులకు లేకపోవడం శోచనీయమన్నారు. ఖాళీ చేసిన కూరగాయల మార్కెట్ స్థలం కళాశాలది కళాశాలకిచ్చి దానిలో బిజీ తరగతులు కోసం లెక్చరర్ వాళ్ల నిర్మించాలని వారు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు, ఐటి హబ్‌లను విశాలమైన ప్రదేశాలకు తరలించే పక్షంలో ఆ భవనాలను యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాలకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. అనేక ఏండ్లుగా చెల్లించిన కూడా బిల్డింగ్ అద్దె ఉన్నతాధికారులు వద్ద పోగుపడి ఉన్నందున కళాశాల మరమ్మత్తులు కొరకు దానిని కళాశాలకు విడుదల చేయాలని కోరారు. కళాశాల భూరి విరాళం దాత గెంటేల నారాయణరావు పేరును ఇల్లెందు క్రాస్‌రోడ్డు లేదా లకారం ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. యస్ఆర్ బిజిఎన్ఆర్ కళాశాల ఔన్నత్యం పెంపుదల, అభివృద్ధి కోసం పూర్వవిద్యార్థిసంఘం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. కార్యవర్గ సమావేశంలో యస్ఆర్‌బిజిఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ కార్యవర్గ సభ్యులు యస్. మణిభూష నాచారి,యం.గుట్టయ్య, ఊడుగు వెంకటేశ్వర్లు, నాళ్ల భానుచందర్, కటెకోల చిన నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి పన్ను ఎగవేత..!

- వినియోగదారులకు శఠగోపం..!!
- దమ్మపేటలో ఓ ఆటో మొబైల్ నిర్వాహకుని అక్రమ దందా.!
- దర్జాగా ద్వితియ శ్రేణి వస్తువుల విక్రయాలు
- ప్రభుత్వానికి పున్నులు చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం
- సేల్ టాక్స్ అధికారులకు ఏడాదికి రెండు సార్లు ముడుపులు..?

దమ్మపేట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

దర్జాగా సెకెండ్ క్వాలిటీ వస్తువలను విక్రయిస్తూ ప్రభుత్వానికి టాక్స్ చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం నిర్వహిస్తూ జీరో దందాకు పాల్పడుతూ ప్రభుత్వానికి పన్నులు ఎగవేసి వినియోగదారులకు చుక్కలు చూపిస్తూ శఠగోపం పెడుతున్న వైనం ఇది. దమ్మపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాపారి ఢిల్లీ, ముంబాయి, హైదరాబాద్, విజయవాడ ఆటోనగర్ నుండి ఎటువంటి అనుమతులు లేని ద్విచక్రవాహనం మొదలు కొని ట్రాక్టర్‌ల స్పేర్ పార్ట్‌ల వరకూ విక్రయాలను ఎటువంటి బిల్లులు లేకుండా యదేశ్చగా నిర్వహిస్తున్న వైనం ఇది. దమ్మపేట మండలం ఎక్కువ శాతం ఏజెన్సీ ప్రాంతం కావడంతో అమాయక గిరిజనులనే లక్ష్యంగా చేసుకొని వారు అవసరాలను ఆసరాగా చేసుకొని రైతుల తాలూకా అవసరాలను లక్ష్యం చేసుకొని నాసిరకపు ఆటో స్పేర్ పార్ట్‌లను వినియోగ దారులకు అంటకడుతుండటమే కాకుండా ఏ స్పేర్ పార్ట్‌కి వినియోగదారులకు బిల్లులు ఇవ్వక పోవడం వారు ఆటోలు, ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్‌లు మరలా మరలా మరమ్మత్తులకు గురి కావడంతో తీవ్ర ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి నాసిరకం స్పేర్ పార్ట్స్‌ను చౌక ధరలకు కొని అధిక ధరలకు విక్రయించడమే కాకుండా బిల్లులు ఇవ్వకుండా దోచుకుంటున్నారని మందలపల్లికి చెందిన నాగేశ్వరరావు అనే రైతు, పట్వారిగూడెం గ్రామానికి చెందిన రమేష్ ఆటో కార్మికుడు, అచ్యుతాపురానికి చెందిన ఏసు అనే మరో కార్మికుడు, లింగాలపల్లికి చెందిన సూరయ్య, చెన్నయ్య అనే రైతులు ప్రభాతవార్త వద్ద ఈ ఆటోమొబైల్ చేస్తున్న మోసాన్ని తెలియజేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే స్పేర్ పార్ట్స్‌కు ఎటువంటి బిల్లులు లేకుండా ఇక్కడకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారని దీనిపై సేల్ టాక్స్ అధికారులు ఈ వ్యాపారిపై ఉదాసీన వైఖరితో పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని వాహనాలకు సంబంధించి విడి పరిక రాల కొరత తీవ్రంగా ఉండటంతో వినియో గదారులు చేసేది ఏమీ లేక ఈ ఆటో మొబైల్స్ వద్దకు తప్పనిసరి పరిస్థితుల్లో వచ్చినప్పుడు వినియోగదారుల నుండి బిల్లులు ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని వారు పేర్కొన్నారు. ఆటోమొబైల్ వ్యాపారిపై అధికారులు ఎవ్వరూ పట్టించుకోక పోవడం ఇష్టానుసారంగా అధిక ధరలకు విక్రయిస్తూ ఉండటంపై కొంతమంది వినియోగదారులు ప్రభాతవార్తకు సమాచారం అందించారు. దీనిపై గత కొంతకాలంగా ప్రభాతవార్త నిఘా పెట్టడంతో కొన్ని విషయాలు బయటకు వచ్చాయి. ఈ వ్యాపారి కొందరి మద్యవర్తుల ద్వారా వాహనాలకు సంబంధించిన విడి పరికరాలను స్మగ్లర్‌ల వద్ద నుండి కొనుగోలు చేస్తాడని కొనుగోలు చేసే దానికి ఎటువంటి బిల్లులు ఉండవని నామమాత్రంగా 1 లేదా 2 వస్తువులకు బిల్లులు తీసుకువచ్చి వాటి ద్వారా మిగతా వస్తువులను అక్రమంగా ఈషాప్‌కు తరలిస్తున్నారని ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాలపై సేల్ టాక్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించక పోవడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతుందని వినియోగ దారులు స్పష్టం చేస్తున్నారు. ఇంజన్ ఆయిల్‌పై ఈ వ్యక్తి పూర్తి స్థాయిలో అక్రమ దందా నిర్వహిస్తున్నాడని టిన్‌పై ఉండే లేబుల్‌కి దానిలో ఉండే ఇంజన్ ఆయిల్‌కు ఏ మాత్రం సంబంధం ఉండటం లేదని దీంతో వాహనాలు కొద్ది కాలానికే మరమ్మత్తులకు వస్తున్నాయని సెకెండ్ హ్యాడ్‌కు కూడా అమ్మబయే పరిస్థితి లేదని పలువురు తెలియజేస్తున్నారు. రైతులకు సంబంధించి వ్యవసాయ సీజన్‌లో వ్యవసాయానికి ట్రాక్టర్‌ల ద్వారా ఉపయోగించే పరికరాలను సైతం అత్యధిక రేట్లు తీసుకొని నాసిరకం బ్లేడ్‌లు, డిస్క్‌లు ఇవ్వడం వల్లన వాటితో రైతులు వ్యవసాయం చేయలేక సత్తుపల్లి, కొత్తగూడెం ఇతర ప్రాంతాలకు వెళ్ళి నేరుగా కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ఈ వ్యాపారి ఎంఆర్ఎఫ్ టైర్‌ల షోరూమ్‌కు ఎటువంటి అనుమతులు లేక పోయినా ఆ కంపెనీ లెటర్ ప్యాడ్‌పై అమ్మకాలు కొనసాగిస్తూ ఎంఆర్ఎఫ్ లోగోతో బిల్లులను సైతం ఇస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నాడు. ఖమ్మం జిల్లా విఎంబంజర్‌లో ఉన్న ఎంఆర్ఎఫ్ టైర్స్ షోరూమ్ నుండి సరుకును ఇక్కడకు తీసుకువచ్చి





షోరూమ్ పేరుతో వ్యాపారం కొనసాగిస్తూ వినియోగదారుల నుండి ఇష్టానుసారంగా డబ్బులు దోచుకుంటున్నారని దీనిపై సేల్స్‌టాక్స్ అధికారులు దృష్టి పెట్టాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు. గతంలో ఎంఆర్ఎఫ్ టైర్‌లు కంపెనీకి చెందిన కొంతమంది అధికారులు దమ్మపేట మండల కేంద్రంలో ఆటో మొబైల్స్ యజమాని అనుమతులు లేకుండా కనీసం అక్కడ డిస్ట్రిబ్యూటర్ లేకుండా ఎంఆర్ఎఫ్ టైర్‌లు అమ్ముతూ తమ సంస్థకు చెడ్డపేరు తీసుకువస్తున్నాడని ఆ వ్యాపారి షాప్‌ని పరిశీలించడానికి వచ్చే సందర్భంలో విషయం తెలుసుకున సదరు వ్యాపారి అక్కడ ఉన్న ఎంఆర్ఎఫ్ బోర్డులు, హోర్డింగ్‌లను ఆగమేఘాల మీద తొలగించి షాప్‌పై భాగంలో కనబడకుండా ఉంచినట్లు ప్రత్యక్ష సాక్షులు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ విషయంపై సదరు వ్యాపారిని ప్రభాతవార్త ప్రశ్నించగా తాను సంవత్సరానికి రెండుమార్లు భారీ మొత్తంలో సేల్‌టాక్స్ అధికారులకు ముడుపులు చెల్లిస్తానని జిఎస్‌టి విషయంలో తన ఆడిటర్ చూసుకుంటాడని ఇది అందరూ నిర్వహించే అక్రమ వ్యాపారమే అని అధికారులు, ఆడిటర్‌ల సపోర్ట్ ఉన్నంత వరకూ తనకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఆశ్చర్యకరమైన సమాధానం తెలియజేశాడు. ఈ విషయంపై హైదరాబాద్ జిఎస్‌టి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ నిఘా ఎఎస్‌పి స్థాయి అధికారి ప్రభాతవార్తతో మాట్లాడుతూ దమ్మపేట ఆటో మొబైల్స్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని తాము దానిపై దృష్టి సారించామని అన్నారు. వినియోగదారుల నుండి కూడా జిల్లా సేల్ టాక్స్ అధికారులకు సైతం పిర్యాదులు అందాయని ఈ ఆటోమొబైల్స్‌పై సేల్‌టాక్స్ అధికారులను అప్రమత్తం చేసి జిల్లా స్థాయి జిఎస్‌టి అధికారులతో సమన్వయ పరిచి చర్యలు తీసుకుంటామని అవసరమైతే చట్ట ప్రకారం షాప్‌ను సీజ్ చేసి ప్రభుత్వానికి పన్నులు ఎగవేస్తున్నందుకు, వినియోగదారులను మోస గిస్తున్నందుకు అరెస్టులు సైతం చేస్తామని స్పష్టం చేశారు.

# మీ కోసం మేమున్నాం టీం ఔదార్యం

**-పేదల ప్రజల కడుపు నింపుతున్న వైనం**

**-148వ వారానికి చేరిన ఘనకార్యం**

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని ప్రముఖులంతా కలిసి తమ సహృదయంతో పేద ప్రజలు కడుపు నింపాలనే ఆకాంక్షతో ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమం చేపట్టే బృహత్తర కార్యాన్ని తలపెట్టారు. తమ స్నేహితుల, బంధువుల శుభకార్యాలకు తమను దాతలుగా ప్రోత్సహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహిస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. ఈ తరుణంలో 29వ తేదీ నాటికి 148వ వారం ఈ కార్యం సాగింది. ఆదివారం మద్ది వెంకటేశ్వరెడ్డి జ్ఞాపకార్థం ఆయన తల్లి మద్ది నర్సమ్మ, కుటుంబసభ్యుల ఆర్థిక సహాకారంతో గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200ల మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతి ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ బాధ్యతగా పేదలకు సహాయం అందించాలని మీ కోసం మేమున్నాం టీం చైర్మన్ లయన్ నీలిప్రకాష్ కోరారు. కార్యక్రమంలో అన్నదాతల కుటుంబసభ్యులు మద్ది లక్ష్మీ, నరసింహారెడ్డి, పరిటాల రమణ, ముమ్మనేని అరవింద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, మర్ల ప్రసాద్, పుప్పాల వెంకటరమణ, దొడ్డి రమణారావు, సూరిబాబు, కొమరవరపు రవి, పరిశుద్ధం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో లేజర్ మ్యూజికల్ ఫౌంటేన్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ముఖ్య అతిథిగా మేయర్ పునుకొల్లు నీరజ**

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:



దసరా పండుగ సందర్భంగా ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన లేజర్ షో ఫెస్టివల్ ఎగ్జిబిషన్‌ను నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పిల్లలకు, పెద్దలకు, యువతకు అన్ని వయసుల వారికి ఆహ్లాదం కలిగించే విధంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. పట్టణ ప్రజలు సాయంకాల వేల కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంతో గడపాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహకులు బాలశౌరి, అప్పిరెడ్డి, అచ్చయ్యలు మాట్లాడుతూ 45రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలియజేశారు.

ఈ ఎగ్జిబిషన్‌లో అద్భుతమైన లేజర్ ఏర్పాటు చేయబడిందని దీనితోపాటు ఎంటర్‌టైన్‌మెంట్ కోసం 80 ఫీట్ల జాయింట్ వీల్, బెంగళూరు పాలిసే 100 అడుగుల ముఖ ద్వారం, మేరి కొలంబస్, బ్రేక్ డాన్స్, డ్రాగన్ ట్రైన్, క్రాస్ వింగ్‌తో పాటు అనేక రకాల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపుమురళి, పాలెపు వెంకటరమణ, బుడిగం శ్రీనివాస్ పాల్గొన్నారు.